


www.jananinadam.com

Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను.

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

సంపుటి: 1 సంచిక: 283 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | శని వారం 17-05- 2025 | ➤ పేజీలు : 8 | ➤ వెల : రూ.2.00



తాలిబన్ విదేశాంగ మంత్రితో మాట్లాడిన

## మంత్రి జైశంకర్

న్యూఢిల్లీ: విదేశాంగ విధానంలో కొత్త అధ్యాయాన్ని లిఖించారు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్. ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రభుత్వాన్ని నెలకొల్పిన తాలిబన్ నేతలతో ఆయన ముచ్చటించారు. ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి అమిర్ ఖాన్ ముత్తాకితో జైశంకర్ సంభాషించారు. ఫోన్‌కాల్‌కు చెందిన విషయాన్ని మంత్రి జైశంకర్ తన ఎక్స్ అకౌంట్‌లో వెల్లడించారు. ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి ఆ దేశ మంత్రితో భారత్ మంత్రుల స్థాయిలో సంబాషణలు నిర్వహిం చింది. పెహల్గామ్ దాడిని ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి ముత్తాకి ఖండించినట్లు మంత్రి జైశంకర్ తన ట్వీట్‌లో వెల్లడించారు. ఆఫ్ఘన్, ఇండియా మధ్య తప్పుడు నివేదికలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేసిన ఘటనలను ఆయన తిరస్కరించినట్లు మంత్రి తెలిపారు. ఆఫ్ఘన్ ప్రజలతో ఉన్న సంప్రదాయ స్నేహాన్ని గుర్తు చేశామన్నారు.అభివృద్ధి పనులకు నిత్యం సహకారం ఉంటుందన్నారు. సహకారాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కావాల్సిన అన్ని విధానాలను చర్చించినట్లు ఆయన చెప్పారు.



- ఉగ్రవాదాన్ని ఆపకపోతే తడాఖా చూపుతాం
- మరోమారు పాక్‌కు రాజ్‌నాథ్ ఘాటు హెచ్చరిక
- భుజ్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన రక్షణ మంత్రి

ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూపాం

అసలు సినిమా

## చూస్తామంటే చూపిస్తాం

2వ పేజీలో...

భుజ్,మే16 : దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌కు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాక్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆపరేషన్ సిందూ ర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు చూసిందంతా ఓ ట్రైలర్ మాత్రమేనని అన్నారు. శుక్రవారం భుజ్ ఏయిర్‌బేస్‌లో రాజ్ నాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ అధికారులతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ.. 'ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. ఇప్పటి వరకు చూసిందంతా ట్రైలర్ మాత్రమే. సరైన సమయం వచ్చినపుడు ప్రపంచం మొత్తానికి పూర్తి సినిమా చూపిస్తాం. పాకిస్తాన్‌ను ఇప్పుడు ప్రొబేషన్ పీరియడ్‌లో పెట్టాము. పాక్ తన బుద్ధి మార్చుకుంటే పర్లేదు. లేకపోతే కఠినమైన శిక్షలు వేస్తాం' అని అన్నారు. ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏయిర్‌ఫోర్స్ అధికారుల పని తీరును పొగడటానికి తనకు మాటలు సరిపోవటం లేదన్నారు. యావత్ దేశం తరపునుంచి మరోసారి ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాకిస్తాన్ గడ్డమీద ఉన్న 9 ఉగ్రవాద స్థావరాలను మీరు ఎలా ధ్వంసం చేశారో ప్రపంచం మొత్తం చూసింది. తర్వాత కూడా వారి ఏయిర్‌బేస్‌లను ధ్వంసం చేశారు.




ఆపరేషన్ సిందూర్‌తో..

## పెరగనున్న రక్షణ బడ్జెట్

2వ పేజీలో...

మరో 50వేల కోట్లు కేటాయించున్న కేంద్రం
తాజా కేటాయింపులపై సన్నాహాలు?

న్యూఢిల్లీ,మే16 : భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ రక్షణరంగం విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు- సమాచారం. ఆ రంగానికి రూ.50,000 కోట్ల మేర బడ్జెట్ లో అదనపు కేటాయింపులు చేపట్టవచ్చని తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రభుత్వం ఈ దిశగా సన్నాహాలు చేస్తుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.



48 గంటల్లో ఆరుగురు

## ఉగ్రవాదుల హతం

ప్రకటించిన భారత బలగాలు

2వ పేజీలో...

శ్రీనగర్,మే16 : జమ్మూ కశ్మీర్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో మొత్తం ఆరుగురు ఉగ్రవాదులను ఇండియన్ ఆర్మీ మట్టుబెట్టింది. నిఘా వర్గాల సమాచారంతో సెర్చ్ ఆపరేషన్ చేపట్టామని, 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు- ఫోర్స్ మేజర్ జనరల్ ధనంజయ్ జోషి తెలిపారు. గత మార్చిలో జరిగిన ఓ హత్యలో ఈ ఆరుగురు ఉగ్రవాదుల్లో ఒకరి ప్రమేయం ఉందని తెలిపారు.



2వ పేజీలో...

రాష్ట్రంలో పెరుగుతున్న..

## విద్యుత్ డిమాండ్

- వచ్చే మూడేళ్లలో మరింతగా పెరిగే ఛాన్స్
- డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తికి లక్ష్యం
- ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడేషన్‌పై దృష్టి
- ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్
- స్మార్ట్ పోల్స్ వినియోగంపై దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ స్పష్టీకరణ

హైదరాబాద్,మే16 : వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సబ్‌స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. విద్యుత్‌శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. భవిష్యత్‌లో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారబోతోంది. విద్యుత్ లైన్ల ఆధునికీకరణపై దృష్టి సారించాలి. ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఓఆర్‌ఆర్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరినట్లు- అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025-26లో విద్యుత్ డిమాండ్ 18,138 మెగావాట్లకు పెరుగుతుందని, 2034-35 నాటికి విద్యుత్ డిమాండ్ 31,808 మెగావాట్లకు చేరుతుందని అధికారులు వివరించారు.



2వ పేజీలో...

బిజెపి అన్ని విధాలుగా

## బలంగా ఉంది

ఇండియా బ్లాక్ బలపడితేనే ఎదుర్కోగలం
మాజీ మంత్రి చిదంబరం వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మే16 : భారతీయ జనతాపార్టీ అన్ని విధాలుగా బలంగా ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కొనియాడారు. అదే సమయంలో విపక్ష ఇండియా బ్లాక్ భవిష్యత్తుపై అనుమానం వ్యక్తంచేశారు. కూటమిలో అనిశ్చితి నెలకొన్న విషయం వాస్తవమేనని అంగీకరించారు. అయితే ఇండియా బ్లాక్ బలంగా ఉంటనే బిజెపికి చెక్ పెట్టడం సాధ్యమని అన్నారు. ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చిదంబరం మాట్లాడుతూ.. ఇండియా బ్లాక్ చెక్కుచెదరకుండా ఉంటే చాలా సంతోషం. కానీ అది బలహీనంగా కనిపిస్తోంది.




- పట్టణ ప్రకృతి వనాలపై పర్యవేక్షణ కరువు
- అసాంఘిక కార్యాకలాపాలకు

అడ్డాగా పీపీవీలు



2వ పేజీలో...

ప్రకృతి వనమా..?

## మందుబాబులకు నిలయమా..?



## ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం

ఆర్మీకి కృతజ్ఞతగా నేడు బిజెపి తిరంగా యాత్ర
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

2వ పేజీలో...

హైదరాబాద్,మే16: భారత్‌పై దాడి చేస్తే ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌కు నిరూపించామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాక్ దిక్కుతోచని స్థితిలో కాళ్ల బేరానికి వచ్చిందని అన్నారు. దాని వైమానిక స్థావరాలు భారత్ దాడిలో ధ్వంసం అయ్యాయని అన్నారు. ఉగ్రవాదులకు ఊతమిస్తే ఇక పాక్ అంతుచూస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారని అన్నారు. ప్రధాని మోదీ ఉగ్రవాదుల అంతు చూస్తున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పాక్‌తో పోరులో భారత సైన్యం చరిత్ర రాసే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. భాజపా నిర్వహించే తిరంగా యాత్రలో అందరూ పాల్గొనాలని కోరారు.



చార్‌ధామ్ యాత్రకు తగ్గిన

## భక్తులు

2వ పేజీలో...

సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్తతలే కారణమా..?

డెహ్రాడూన్ : చార్‌ధామ్ యాత్ర ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీన ప్రారంభమైన సంగతి తెలిసిందే. గత సీజన్‌తో పోలిస్తే ఈ సారి చార్‌ధామ్ యాత్రలో పాల్గొనే వారి సంఖ్య బాగా తగ్గిందని డెహ్రాడూన్‌కు చెందిన ఎస్‌డీసీ ఫౌండేషన్ అనే పర్యావరణ సంస్థ వివరాలు వెల్లడించింది. 2024లో యాత్ర తొలి రెండు వారాల్లో దర్శించుకున్న భక్తులతో పోలిస్తే ఈ ఏడాది అదే సమయంలో 31 శాతం మంది తక్కువగా యాత్రలో పాల్గొన్నారని ఆ సంస్థ తెలిపింది. కేదార్‌నాథ్, బద్రీనాథ్, యమునోత్రి, గంగోత్రి ధామాలను ఈ ఏడాది ఏప్రిల్ 30 నుంచి మే 13వ తేదీ వరకు 6,62,446 మంది దర్శించుకోగా, గతేడాది మే 10 నుంచి 23వ తేదీ వరకు అంటే 13 రోజుల్లో 9,61,302 మంది దర్శించుకున్నట్లు వెల్లడించింది. అయితే భక్తుల రద్దీ తగ్గడానికి పహల్గాం ఉగ్రదాడి ఘటన, ఆ తర్వాత సరిహద్దుల్లో పాకిస్తాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతలే కారణంగా భావిస్తున్నట్లు ఆ సంస్థ పేర్కొంది. రాబోయే రోజుల్లో యాత్రికుల సంఖ్య పెరగవచ్చని ఎస్‌డీసీ ఫౌండేషన్ అంచనా వేసింది. చార్‌ధామ్ యాత్రకు మే 15వ తేదీ నాటికి దాదాపు 28లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 150కిపైగా దేశాల నుంచి 31,581 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఇందులో ఎక్కువ మంది అమెరికా, నేపాల్, మలేషియా, యూకే, ఆస్ట్రేలియా, కెనడా నుంచే ఎక్కువగా పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఉత్తరాఖండ్ హిమాలయ ప్రాంతాల్లో ఉన్న కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి ధామ్‌లతో పాటు హేమకుండ్ సాహిబ్ సందర్శించుకునేందుకు పర్యాటకులు ఆసక్తి చూపిస్తున్నట్లుగా పర్యాటశాఖ రిజిస్ట్రేషన్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. నేపాల్ నుంచి 5,728 మంది ప్రయాణికులు రిజిస్టర్ చేసుకున్నారు. అమెరికా నుంచి 5,864, యూకే నుంచి 1,559, మారిషస్ నుంచి 837, ఇండోనేషియా నుంచి 327, కెనడా నుంచి 888, ఆస్ట్రేలియా నుంచి 1,259 పేర్లను నమోదు చేసినట్లుగా పేర్కొన్నారు.

# ప్రకృతి వనమా..? మందుబాబులకు నిలయమా..?



**కొత్తగూడెం మే 16 : గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టణ వాసులకు స్వచ్ఛమైన గాలిని అందించేందుకు, సాయంత్రం వేళ కుటుంబసభ్యులతో ఆహ్లా దంగా సేదతీరేందుకు ప్రతీ మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రకృతి వనాలను(పీపీవీ) ఏర్పాటు చేసింది.** ప్రతి పట్టణంలో రెండు ఎకరాల పైన ఉన్న స్థలంలో చిట్టడవులను పెంచాలని తద్వారా పట్టణవాసులకు కొంత వరకైన వాయు కాలుష్యం బారి నుంచి తప్పించుకొని స్వచ్ఛమైన గాలిని పీల్చేందుకు అవకాశం ఏర్పడుతుందని భావించి ఎంతో శ్రద్ధ, ఆసక్తితో పీపీవీలకు అంకురా ర్పన చేసింది. వీటి నిర్వహణ కోసం "పట్టణ ప్రగతి" నిధుల ద్వారా ప్రత్యేకంగా నిధుల వెచ్చించింది. వేప, తంగెడు, చింత, టేకు, గానుగ, ఇంకా పలు రకాల మొక్కలను నాటి వాటి నిర్వహణ బాధ్యత కోసం ఒక వాచ్ మెన్‌ను సైతం నియమించింది. ఆనాటిఅధికారుల పర్యవేక్షణ వల్ల మొక్కలు ఏపుగా పెరిగి వార్డుకే అందాన్ని తెచ్చాయి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం తర్వాత కొలువుదీరిన కాంగ్రెస్ సర్కార్ వీటిని పట్టించుకోకుండా సరైన నిర్వహణ లేక పీపీవీలను గాలికి

మొదటిపేజీ తరువాయి...

వదిలేసింది. **అసాంఘీక కార్యాకలాపాలకు అడ్డాగా పీపీవీలు:** ఎంతో అహ్లాదాన్ని, స్వచ్ఛమైన గాలిని అందించేందుకు ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనాలు ప్రస్తుతం అసాంఘీక కార్యకలాపాలకు, మందుబాబులకు ప్రస్తుతం అడ్డాగా మారాయి. రాజీవ్ పార్క్ సమీపాన ఏర్పాటు చేసిన చిట్టడవి(పీపీవీ) నిర్వహణపై అధికారులు చేతులెత్తేశారు. నిత్యం మందుబాబులు దీనిని అడ్డాగా చేసుకొని యధేచ్ఛగా తమ కార్యకలా పాలను నజావుగా సాగించుకుంటున్నారు. వనంపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడడంతో పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. ఎక్కడపడితే అక్కడ మద్యం సీసాలు లభ్యమవుతున్నాయి. దీని చుట్టూ చెత్త వేయడంతో ఈ ప్రాంతమంతా దుర్గంధంగా మారింది. ఇక పట్టణంలోని దో నెంబర్ బస్తీలో ఏర్పాటు చేసిన 'మినీ పట్టణ ప్రకృతి వనం' సమస్యలు అన్నీ ఇన్నీ కావు. దీనిలో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ లో కంకర తేలి, పిచ్చిమొక్కలు మొలిచాయి. ఇప్పటికైనా ప్రకృతి వనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు అహ్లాదం పంచే విధంగా సుందరంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు. **పీపీవీలను అందుబాటులోకి తేవాలి : గోపాల్ (స్థానికుడు)**పట్టణ ప్రకృతి వనాలను పట్టించుకోవడం లేదు. దీని చుట్టు చెత్త, చెదారం పోయడంతో ఒక డంపింగ్ యార్డుగా మారింది. వీటి గేటుకు తాళం కూడా వేయడం లేదు. దీంతో మందుబాబులు తాగడానికి వీటిని ఉపయోగించుకుంటున్నారు. స్థానిక ప్రజలకు ఇది ఇబ్బందిగా మారింది. అధికారులు ఈ ప్రకృతి వనంను శుభ్రం చేసి నిత్యం పర్యవేక్షించాలి.

# ఆపరేషన్ సిందూర్‌తో పెరగనున్న రక్షణ బడ్జెట్

మొదటిపేజీ తరువాయి...

ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. తాజాగా పెంపునకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో రక్షణశాఖకు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు- దాటుతాయని ఆ వర్గాలు తెలిపాయి. ఇండియన్ ఆర్మీ వరుస విజయాలు సాధించిన నేపథ్యంలో.. భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రక్షణ శాఖకు మరో 50 వేల కోట్ల రూపాయల నిధుల్ని కేటాయించాలని భావిస్తున్నట్లు- తెలుస్తోంది. పహల్గామ్ దాడి తర్వాత భారత్ ఏ విధంగా స్పందిస్తుందా.. అని ప్రతీ భారత పౌరుడితో పాటు ప్రపంచం మొత్తం ఎంతో ఆత్రుతగా ఎదురు చూసింది. ఎవ్వరూ ఊహించని విధంగా ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. పాకిస్తాన్‌లోకి చొచ్చుకెళ్లి మరీ ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదులపై దాడులు చేసింది. వంద మంది ఉగ్రవాదులు ఈ దాడుల్లో చనిపోయారు. తర్వాత రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధంలో కూడా భారత్ తన సత్తా ఏంటో చూపించింది. పాకిస్తాన్‌లోని ఏయిర్‌బేస్‌లు, ఆర్మీ పోస్టులను ధ్వంసం చేసింది. 2025.. 2026 సంవత్సరానికి గాను భారత ప్రభుత్వం రక్షణ శాఖకు 6.81 లక్షల కోట్లను కేటాయించింది. గత సంవత్సరం కంటే ఇది చాలా ఎక్కువ. 2024..2025 సంవత్సరానికి గానూ కేంద్రం 6.22 కోట్లను కేటాయించింది. 2025..2026 సంవత్సరానికి ఆ నిధుల్ని 9.2 శాతం పెంచేసింది. వచ్చే బడ్జెట్.. అంటే 2026, 2027 సంవత్సరానికి గాను 6.81 లక్షల కోట్లకు మరో 50 వేల కోట్లు వచ్చి చేరే అవకాశం ఉంది. మొత్తంగా రక్షణ శాఖ బడ్జెట్ ఏకంగా 7 లక్షల కోట్లకు పైకే చేరుతుంది. ఇందుకు సంబంధించిన ఫైల్ వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం పొందనుంది. ఏడు లక్షల కోట్ల బడ్జెట్ మొత్తాన్ని రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఆయుధాల కొనుగోళ్లు, ఇతర అవసరమైన వస్తువుల కొనుగోలుకు వాడనున్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రక్షణ శాఖపై ఎక్కువగా శ్రద్ధ చూపుతున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే ఏకంగా రూ. 2.29 లక్షల కోట్లను కేటాయించారు. చైనా, పాకిస్థాన్ నుంచి భద్రతా సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో రక్షణరంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ఆర్థిక సంవత్సరానికి కేంద్రం బడ్జెట్‌లో కేటాయింపులను ప్రభుత్వం పెంచిన సంగతి తెలిసిందే. రూ.50వేల కోట్ల అనుబంధ బడ్జెట్‌లో నిధులను పరిశోధన, ఆయుధాలు, అవసరమైన పరికరాల కొనుగోలుకు ఉపయోగించే అవకాశాలున్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరానికి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో డిఫెన్స్ కేటాయింపులు రూ.2.29 లక్షల కోట్లుగా ఉన్నాయి. మొత్తం వార్షిక పద్దులో 13 శాతం రక్షణకే కేటాయించారు.

# రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

మొదటిపేజీ తరువాయి...

ఈ క్రమంలో విద్యుత్ శాఖపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని సీఎంకి అధికారులు వివరించారు. గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది అన్నారు. 2025-26లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగు తుందని అంచనా వేశారు. 2034-35 నాటికి 31,808 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు- ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది అన్నారు. విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి.. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్టులకు విద్యుత్ అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు- ఇతర కార్పొరేషన్లలో విద్యుత్ అవసరాలను లెక్కలోకి తీసుకోవాలి.. కొత్తగా ఏర్పాటు- చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ ను దృష్టిలో పెట్టు-కుని ముందుకు కొనసాగాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మారబోతుంది.. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నా మని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. అయితే, రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైనా దృష్టి సారించాలి.. ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు- చేయాలని ఆయన తెలిపారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదు.. హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు- చేయాలని సూచించారు. అలాగే, సెక్రటె-రియట్, నెక్లస్ రోడ్, కేబీఆర్ పార్కు లాంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను అందుబాటులోకి తీసుకు రావాలని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం

మొదటిపేజీ తరువాయి...



ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచే ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసింది. పాక్ ఆర్మీకి చెందిన 11 కీలకమైన స్థావరాలను మన దేశ సైనికులు ధ్వంసం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో శనివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాం. అంబేద్కర్ విగ్రహం నుంచి మిలటరీ ట్యాంక్ వరకు ఈ యాత్ర ఉ ంటుందన్నారు. అనేక మంది ప్రముఖులు ఈ యాత్రలో పాల్గొనబోతున్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ తిరంగా యాత్రలో ఎమ్మెల్యేలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇది సైనికులకు ఆత్మస్థయిర్యం నింపేలా, వారికి మద్దతుగా చేస్తున్నదని అన్నారు. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. ఇకపోతే ఈ దాడితో భారత సైనికపాటవాన్ని ప్రపంచం గుర్తించిందని అన్నారు.

# 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదుల హతం

మొదటిపేజీ తరువాయి...

పుల్వామా పరిధి కేలార్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నట్లు- మే 12న ఇండియన్ ఆర్మీకి సమచారం అందింది. దీంతో వారిని మట్టుబెట్టేందుకు రంగంలోకి దిగింది. ఈ క్రమంలో మొదటగా అనుమానిత ప్రాంతంలోని ప్రజలందరినీ ఖాళీ చేయించారు. మరుసటి రోజు ఉదయం ఉగ్రవాదుల కదలికలను గమనించిన సైనికులు కాల్పులు జరిపారు. అయితే ఇందుకు ప్రతిగా ఉగ్రవాదులు (÷ుసనుసష) కూడా ఎదురు కాల్పులు చేశారు. అయినా ఇండియన్ ఆర్మీ మరింత దీటు-గా కాల్పులు చేసి, ముగ్గురు ఉగ్రవాదులనూ గుర్తించి మట్టుబెట్టారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దానికి ప్రతిగా పీఓకే, పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ ధ్వంసం చేసింది. అది జీర్ణించుకోలేని పాక్ తర్వాత రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. అయితే భారత్ ధాటిని తట్టు-కోలేని పాక్ వెనక్కి తగ్గటంతో కాల్పులు విరమణ ఒప్పందం కుదిరింది.

# ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూపాం



భారత్ యుద్ధ నియమాలు, టెక్నాలజీ మారిందని ప్రపంచానికి మీరు చాటి చెప్పారు. ధైర్య, సాహసాలకు ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ ప్రతీకగా నిలిచింది. ఏయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌కు నా కృతజ్ఞతలు. అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు' అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. గురువారం జమ్మూకాశ్మీర్ పర్యటనలో భాగంగా పాకిస్తాన్‌పై ఫైర్ అయ్యారు. పాకిస్తాన్ దగ్గర ఉన్న అణు బాంబులను లాక్కోవాలని ఇంటర్ నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీకి విజ్ఞప్తి చేశారు. పాకిస్థాన్ ఎన్నోఏళ్లుగా పెంచి..పోషిస్తున్న ఉ గ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పాక్ చర్యలను భారత్ పరిశీలిస్తుందని.. తేడా వస్తే చర్యలు మరింత కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. గుజరాత్‌లోని భుజ్ వైమానిక దళ సైనికులతో సమావేశమైన కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి వచ్చిన నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలో ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తుందన్నారు. అప్పు చేసి మరీ దాయాది దేశం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలను పునర్నిర్మించడానికి జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు రూ.14 కోట్ల ఇస్తున్నట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పాక్‌కు

మొదటిపేజీ తరువాయి...

నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని రాజ్‌నాథ్ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టు-కొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చడంపై పునరాలోచించాలని కోరారు. భవిష్యత్తులోనూ ఆ దేశానికి ఎలాంటి సహాయం అందించొద్దని కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌కు భారత్ అర్ధరాత్రి ఉదయపు వెలుగు ఎలా ఉంటు-ందో చూపించిందని.. మన సైనికుల పరాక్రమం చూసి దేశ, విదేశాల్లోని భారతీయులు గర్విస్తున్నారని రాజ్‌నాథ్ అన్నారు. ఈ ఆపరేషన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణి శక్తిని దాయాది దేశం కూడా అంగీకరించిందని పేర్కొన్నారు. భుజ్ వైమానిక స్థావరం అనేక పాకిస్థాన్ డ్రోన్‌లను కూల్చడాన్ని ప్రస్తావిస్తూ..సైన్యాన్ని ప్రశంసించారు. 1965లోనూ పాకిస్థాన్‌పై మన విజయానికి భుజ్ సాక్షిగా నిలిచిందని గుర్తు చేశారు. ఇదిలావుంటే ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు-) ఆ దేశానికి మంజూరయ్యాయి. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు- ప్రకటించారు. భారత్ చేసిన వైమానిక దాడుల్లో 14 మంది మసూద్ కుటు-ంబసభ్యులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని ఆ దేశ ప్రధాని పేర్కొన్నారు. ఈ క్రమంలో కేవలం మసూద్ కుటు-ంబానికి రూ.14 కోట్లు- చెల్లించే అవకాశం ఉంది. అదనంగా భారత్ దాడుల్లో ధ్వంసమైన ఇళ్లను పునర్నిర్మిస్తామని పాక్ ప్రధాని హామీ ఇచ్చారు.

# ఆ ఇద్దరి మధ్య చిచ్చు రేపిన ఉపాధి హామీ పథకం పనులు

## అడ కత్తెరలో పొక చెక్కలా అధికార యంత్రాంగం

నల్గొండ: నల్గొండ జిల్లాలో ఇద్దరు కీలక నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఒకరు రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటే, మరొకరు రాష్ట్ర క్యాబినెట్లో కీలక మంత్రిగా కొనసాగుతున్నారు. వీరి మధ్య జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చిచ్చు రేపాయి. ఇన్నాళ్లు చాప కింద నీరులా కొనసాగిన ప్రోటోకాల్ పంచాయితీ, ఇప్పుడు ఉపాధి హామీ పనుల వ్యవహారంతో ఒక్కసారిగా భగ్గుమంది. జిల్లా సీనియర్ నేత తన అనుచరులకు పనులు ఇప్పించుకోవడం మంత్రికి ఆగ్రహం తెప్పించింది. దీంతో జిల్లా ఇన్చార్జ్ మంత్రి, జిల్లా ఉన్నతాధికారులు అడకత్తెరలో పోకచెక్కలా మారారు. నల్గొండ జిల్లా రాజకీయాల్లో అపార అనుభవం ఉన్న తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. గుత్తా సుఖేందర్ రెడ్డి పలుమార్లు ఎంపీగా, ఎమ్మెల్సీగా, ప్రస్తుతం శాసన మండలి చైర్మన్గా వ్యవహరిస్తున్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ నుంచి నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పని చేసి, 2019లో భువనగిరి ఎంపీగా గెలిచి, తిరిగి 2023లో నల్గొండ ఎమ్మెల్యేగా గెలిచి ప్రస్తుతం రేవంత్ ప్రభుత్వంలో కీలక శాఖల మంత్రిగా కొనసాగుతున్నారు. మూడు దశాబ్దాలుగా నల్గొండ జిల్లాలో వీరిద్దరి మధ్య విభేదాలు నివురుగప్పిన నిప్పులా కొనసాగుతూనే ఉన్నాయి.

జాతీయ ఉపాధి హామీ పథకం పనుల విషయంలో నల్గొండ నేతలు పంతాలకు పోవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ నియోజకవర్గంలో మాస్ లీడర్గా ఉన్నారు. 2023 ఎన్నికల సమయంలో గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డి, ఆయన వర్గం కాంగ్రెస్ పార్టీలో చేరి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మద్దతు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న సాన్నిహిత్యంతో అమిత్ రెడ్డికి డైరీ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి దక్కింది. అయితే, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తమ నాయకులు, కార్యకర్తలను మంత్రి కోమటిరెడ్డి పట్టించుకోవడం లేదని గుత్తా వర్గీయులు ఆరోపిస్తున్నారు. దీనికితోడు, నల్గొండ జిల్లాలో ఉపాధి హామీ పనుల ప్రొసీడింగ్స్ రద్దు అంశం వారి మధ్య మరింత చిచ్చు రేపింది. ఎమ్మెల్సీగా, శాసన మండలి చైర్మన్గా నల్గొండ జిల్లాలో ఏ నియోజకవర్గంలోనైనా పనులను ప్రతిపాదించే హక్కు తనకు ఉందని గుత్తా సుఖేందర్ రెడ్డి వాదిస్తున్నారు. అయితే, తనకు కనీస సమాచారం లేకుండా ప్రతిపాదనలు ఎలా ఆమోదిస్తారని మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

తన అనుచరుల కోసం కోట్ల రూపాయల అంచనాలతో ఉపాధి హామీ నిధులతో పనులను ప్రతిపాదించారు గుత్తా. నల్గొండ నియోజకవర్గంలో కోటి 50 లక్షలు, నకిరేకల్ నియోజకవర్గంలో 70 లక్షలు, నాగార్జున సాగర్, దేవరకొండ నియోజకవర్గాల్లో 80 లక్షల పనులకు జిల్లా కలెక్టర్ త్రిపాఠి ద్వారా జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రతిపాదనలు పంపగా, ఆయన వెంటనే ఆమోదం తెలిపారు. తర్వాత మంత్రి తుమ్మల ఆదేశాలతో కలెక్టర్ ప్రొసీడింగ్స్ జారీ చేశారు. దీంతో ఆగ్రహించిన మంత్రి కోమటిరెడ్డి కలెక్టర్ పై సీరియస్ అయ్యారు. మంత్రి ఆదేశాలతో ఆ మూడు కోట్ల ప్రతిపాదనలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ రద్దు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. తన ప్రతిపాదనలు రద్దు చేయడాన్ని సీరియస్గా తీసుకున్న గుత్తా సుఖేందర్ రెడ్డి అసెంబ్లీ సెక్రటరీతో జిల్లా కలెక్టర్ త్రిపాఠికి నోటీసులు జారీ చేయించారు. దీనిపై వివరణ ఇవ్వాలని కలెక్టర్ను ఆదేశించారు. దీంతో అలర్ట్ అయిన మంత్రి కోమటిరెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో భేటీ అయ్యారు. చివరకు తుమ్మల నాగేశ్వరరావు గుత్తాను ఒప్పించి శాంతింపచేసే బాధ్యత తీసుకున్నారు. అయితే, జిల్లా కలెక్టర్ తన ఛాంబర్కు వచ్చి వివరణ ఇవ్వాలని గుత్తా పట్టుబట్టారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమీక్ష సమావేశానికి హాజరైన కలెక్టర్, తర్వాత గుత్తా ఛాంబర్కు వెళ్లి వివరణ ఇచ్చినట్లు సమాచారం.

ఉపాధి హామీ పనుల వివాదంతో నల్గొండలో గుత్తా సుఖేందర్ రెడ్డి వర్సెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిగా రాజకీయాలు మరింత వేడెక్కాయి. వీరిద్దరి జోక్యంతో అధికారులు కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముఉ కోపం అన్నట్లుగా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో అక్కడి అధికార యంత్రాంగం పనిచేస్తోంది."ఈ ఉ పాధి హామీ పనుల రగడ ఇంతటితో ఆగుతుందా? మరేదైనా పొలిటికల్ టర్న్ తీసుకుంటుందా వేచి చూడాల్సి ఉంది.

## జర్నలిస్ట్ మహమ్మద్ గౌస్ కు ఆర్థిక సహాయం అందించిన టీ యూ డబ్ల్యూ జే హెచ్143 సంఘం జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య



మహబూబాబాద్, ప్రతినిధి (మే 16) : సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ గౌస్ పాషా సతీమణి ఇటీవల మృతి చెందడంతో తోటి విలేఖరులు మరియు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూ డబ్ల్యూ జే హెచ్ 143) సంఘం బాధ్యులు మానవతా దృక్పథంతో గౌస్ పాషా కూ మనో ధైర్యాన్ని అందించి, మద్దినేని గుట్టయ్య , గాడిపెల్లి శేఖర్, నల్లకుంట్ల కరుణాకర్ , నీరుటి లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు , పద్మం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, తేజవత్ శ్రీను , గంధసిరి వెంకన్న , నవీన్ కుమార్ , పల్లె శ్రీనివాస్ , తప్పేట్ల రాజు , గుంటి శ్రీధర్, ఉమ్మగాని మధు , మద్దెల శ్రీను , ఇండ్ల మహేష్ సహచర మిత్రులంతా ఆర్థిక సహాయం 10500 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టీ యూ డబ్ల్యూ జే హెచ్143 సంఘం జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య మాట్లాడుతూ మన కుటుంబ సభ్యులైనా తోటి జర్నలిస్టు కష్టాల్లో ఉన్నప్పుడు ఆ వ్యక్తి కి మనమందరం అండగా ఉన్నాం అనే మనో ధైర్యాన్ని ఆచరణ ద్వారా చూపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య మోహన్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు లావుడ్యా మనోహర్ చౌహన్, సీనియర్ పాత్రికేయులు దేవేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# బిజెపి అన్ని విధాలుగా బలంగా ఉంది

మొదటిపేజీ తరువాయి...

కానీ అది పుంజుకోవడానికి సమయం ఉంది. అదే భాజపా విషయానికొస్తే.. వ్యవస్థీకృతంగా బలంగా ఉందన్నారు. కాంగ్రెస్ కూటమి బలంగా ఉండాల్సిందేనంటూ..అందులోని పార్టీలో మరింత పారదర్శకంగా నిలబడాల్సి ఉందన్నారు. నా అనుభవం, చరిత్ర చూస్తే.. ప్రతి విభాగంలోనూ పటిష్టంగా ఉన్న భాజపా లాంటి పార్టీ మరొకటి లేదు. ప్రతి వ్యవస్థను నియంత్రించగల, స్వాధీనం చేసుకోగల శక్తి కలిగిఉంది. అలాగే దానిని సవాలు చేయాలంటే.. విపక్ష కూటమి అన్ని విభాగాలను మెరుగుపరచుకోవాలి. ఈ పరిస్థితుల్లో 2029 ఎన్నికలు అత్యంత కీలకమని చిదంబరం అభిప్రాయపడ్డారు. దీనిపై భాజపా స్పందించింది. వరుస ఓటములు కాంగ్రెస్‌ను బాధించాయని ఆ పార్టీ నేత అమిత్ మాలవీయ ఎద్దేవా చేశారు. చిదంబరం అంచనా ప్రకారం.. విపక్ష కూటమిలో అనిశ్చితి ఉంది. భాజపా బలమైన పార్టీ. కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదని రాహుల్ గాంధీ అత్యంత సన్నిహితులకు కూడా తెలుసని మరో నేత ప్రదీప్ బండారీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ ఎప్పటికీ ఇక కోలుకోలేదన్నారు. అది నిలబడడం అన్నది కల్ల అన్నారు.

# ఎలాంటి అవాంతరాలు లేకుండా వరిధాన్యం సేకరణ

**రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి16:** రాష్ట్రంలో ఎలాంటి అవంతరాలు లేకుండా వరిధాన్యం సేకరణ జరుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రవాణా, వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చౌనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్.చౌహాన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా అన్ని జిల్లాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి కనీస మద్దతు ధర చెల్లిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ చెల్లిస్తుందని, ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, నీడ, ఓ. ఆర్.ఎస్. సదుపాయాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈసారి రాష్ట్రంలో యాసంగి సీజన్లో రికార్డు స్థాయిలో వరిధాన్యం అయిందని, ధాన్యం సేకరణను మహాయజ్ఞంలా భావిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 60,14 లక్షల ఎకరాలలో వరి సాగు చేయగా 129 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని, రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 329 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 49 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువస్తున్నందున కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని, ధాన్యం నిల్వ చేసుకునేందుకు వీలుగా ఇంటర్మీడియట్ గోదాములను గుర్తించాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం నిల్వలు తడిసిపోకుండా వాతావరణ పరిస్థితుల గురించి క్షేత్రస్థాయి



అధికారులు, సిబ్బంది ముందుస్తుగా రైతులకు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సమాచారం అందించి వారిని అప్రమత్తం చేయాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులకు అవకాశం లేకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు అంకిత భావంతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవాంతరాలు లేకుండా వ్యవేక్షించాలని, నూతన రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించాలని, అనర్హులకు ఎట్టి పరిస్థితులలో కార్డులు మంజూరు చేయకూడదని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో 345 కేంద్రాలు ప్రారంభించి 292 కొనుగోలు కేంద్రాల ద్వారా 14 వేల 281 మంది రైతుల వద్ద నుండి 1 లక్షా 12 వేల టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 97 కోట్ల 63 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 358 లారీల ద్వారా 6 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లోని 56 మిల్లులకు, జిల్లాలోని 20 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించడంతో పాటు అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో టార్పాలిన్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ.ఆర్. ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబాపత్ మోతిలాల్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# గాయపడిన వ్యక్తి మృతి



**జననినాదం,తిర్యాణి 16:** మండలంలోని కైరీగూడ పంచాయతీ పరిధిలోని నౌగాడ్ గ్రామానికి చెందిన మెస్రం యేసు(50) అనే వృద్ధుడు గురువారం రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు యేసు గురువారం నిత్యవసర సరుకుల కోసం తన ద్విచక్రవాహంపై మండల కేంద్రానికి వెళ్ళాడు. అదే రోజు రాత్రి 7:30 గంటల సమయంలో తిరిగి ఇంటికి వస్తుండగా ప్రమాదవశాత్తు రెండు ఎద్దులు పోట్లాడుకుంటూ మృతుడు యేసు వాహనాన్ని డీ కొట్టాయి.దీంతో అతను కింద పడిపోయాడు. తలకు గాయాలయ్యాయి. ఈ విషయాన్ని తన కుటుంబ సభ్యులకు అతని మామ మెస్రం లింగారావు సమాచారం అందించాడు. దీంతో వెంటనే యేసును తిర్యాణి మండల కేంద్రంలోని ప్రభుత్వ దవఖానకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రభుత్వ దవఖానాకు తరలిస్తుండగా అదే రోజు అర్థ రాత్రి మారమధ్యంలో మృతి చెందాడు.మృతుని కుమారుడు మెస్రం సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కడుపునొప్పి భరించ లేక ఆత్మహత్య



**జననినాదం,తిర్యాణి16:** మండలంలోని దేవాయిగూడా పంచాయతీ పరిధిలోని చందూగూడ గ్రామానికి చెందిన కుర్సెంగ గోపాల్ (27) అనే వ్యక్తి కడుపునొప్పి భరించలేక (పెస్టిసైడ్) అనే విష పదార్థాన్ని తిని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తిర్యాణి ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. అతని వివరాల ప్రకారం మృతుడు గోపాల్ గత మూడేళ్ల నుండి తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతుండేవాడు. దీనికోసం ఎన్నో దవఖానలు తిరిగినా, ఎన్నో మందులు వాడినా ఎలాంటి ప్రయోజనం లేదు.ఈ క్రమంలో నొప్పి తీవ్రమవడం తో అది భరించ లేక గురువారం తన పొలంలో పెస్టిఫైడ్ అనే విషం తిన్నాడు.వెంటనే ఈ విషయాన్ని తన అక్క కమలకు ఫోన్ ద్వారా తెలిపాడు.దీంతో గ్రామస్తులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకొంది.వెంటనే అక్కడనుండి బెల్లంపల్లి సింగరేణి దవాఖానకు తరలించారు. అక్కడ పరిశీలించిన వైద్యుల సలహా మేరకు మంచిర్యాల ప్రభుత్వ దావకానకు తరలించారు.అక్కడ పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యుల సలహా మేరకు ఓ ప్రైవేటు దవఖానకు తరలించారు అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు.మృతుడి తండ్రి కుర్సెంగ రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సరైన ధరలకే రైతులకువిత్తనాలు రసాయన మందులు విక్రయయించాలి

**వ్యవసాయ శాఖ అధికారి వినయ్**



**జననినాదం,తిర్యాణి16:** సరైన ధరలకే రైతులకు విత్తనాలు రసాయన మందులు విక్రయయించాలి తిర్యాణివ్యవసాయ శాఖ అధికారి వినయ్ అన్నారు. వానకాలం సీజన్ సమీపిస్తునందున మండలంలోని ఫెర్టిలిజర్డీలర్ల తో శుక్రవారం సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలు ఎరువులు మందులు అమ్మినట్లు తెలిస్తే డీలర్షిప్ రద్దు తో పాటు, వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, సరైన ధరలకే రైతులకు విత్తనాలు రసాయన మందులు విక్రయయించాలిని తెలిపారు. కిరణ షాపు లో ఎట్టి పరిస్థితుల్లో ఫెర్టిలిజర్స్ కానీ పురుగు మందులు కానీ పెట్టీ విక్రయించడానికి అనుమతి లేదని ఆయన తెలిపారు. రైతులు విత్తనాల, ఎరువులు మరియు పురుగు మందులు తీసుకున్నపుడు రసీదు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. నకిలి విత్తనాలని అరికట్టాలని, లేనియెడల చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఫెర్టిలైజర్ యజమానులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# దోమల ను చుట్టుపక్కల నుండి నివారించుకోవాలి



కమాన్ పూర్మే 16: తమ ఇండ్ల చుట్టుపక్కల నుండి దోమలను నివారించుకోవాలని ఎం ఎల్ హెచ్ పి డి రూప అన్నారు.శుక్రవారం రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రూప మాట్లాడుతూ ముఖ్యంగా డెంగ్యూ వ్యాధి దోమల ద్వారా వస్తుందని కావున దోమల నివారణ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడు దోమలు రావని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు కే శోభ జి సరూప ఆశా వర్కర్లు రాజేశ్వరి లక్ష్మి నీల తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి16:** జిల్లాలో కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారం రైస్మిల్లులకు తరలించిన వరిధాన్యం లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన వరిధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని జిల్లాలోని రైస్మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా కేటాయించిన ప్రకారం ధాన్యం తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరగా దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపించాలని తెలిపారు. రైస్మిల్లులకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని, సి.ఎం.ఆర్. ప్రక్రియ వేగవంతం చేయాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్మిల్లర్లు తదితరులు పాల్గోన్నారు.

# కోడిగుడ్డుపై ఈకలు పీకినట్లుంది కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ చామల

హైదరాబాద్,మే16 : కోడిగుడ్డుపై ఈకలు పీకినట్లు రాజకీయం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు వ్యాఖ్యలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం ఆయన గాంధీ భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. సైకో రాము కల్లు తాగిన కోతిలా మాట్లాడుతున్నారని.. రామప్పగుడి దగ్గర అత్యుత్సాహంతో ఎవరో మిస్ వరల్డ్ కంటెస్టెంట్ల కాళ్లు కడిగి ఉండవచ్చునని, దానికి తెలంగాణ మహిళల ఆత్మ గౌరవం ఏమైందంటూ కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి ట్విట్ చేశారని మండిపడ్డారు. పదేళ్లు వాళ్ల ఇంటి ఆడబిడ్డ గురించి తప్ప ఏ ఇంటి ఆడబిడ్డ గురించి మాట్లాడలేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఇప్పుడు కేటీఆర్ మహిళల ఆత్మగౌరవం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టర్లతో కాళ్లు కడిగించుకున్న దౌర్భాగ్య పరిస్థితి మీదని.. జనాన్ని తప్పుదోవ పట్టించాలని కేటీ-ఆర్ రోజు ఏదో ఒకటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలని సీఎం రేవంత్రెడ్డి చూస్తుంటే.. కేటీఆర్ డిస్టర్బ్ చేస్తున్నారని, గతంలో దండుకున్న వందల కోట్ల రూపాయలతో కొన్ని యూట్యూబ్ చానల్స్తో.. మార్ఫింగ్ వీడియోలతో కేటీఆర్ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని విమర్శించారు. మంత్రి కొండా సురేఖ ఏ సందర్భంలో మాట్లాడారో దానికి ఆమె సమాధానం చెబుతారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

# బాల్య వివాహాలపై చట్టపరమైన చర్యలకు కసరత్తు

**డీసీపీవో బుర్ల మహేష్**



**జననినాదం,ఆసిఫాబాద్16:** బాల్య వివాహాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీవో బుర్ల మహేష్ శుక్రవారం చెప్పారు. ఆసిఫాబాద్ మండలంలోని రహపల్లి గ్రామంలో మైనర్ అమ్మాయికి బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న వెంటనే, సంబంధిత గ్రామానికి వెళ్లి బంధువులు, కుటుంబ సభ్యులు, కుల పెద్దలకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. వివాహాన్ని ప్రోత్సహించిన వారిపై కేసులు నమోదవుతాయని, చట్టపరమైన సమస్యలు ఎదురవుతాయని వారిని కౌన్సిలింగ్ ద్వారా హెచ్చరించారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కోసం కట్టుబడి అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్న డీసీపీవో, బాల్య వివాహాలు జరిపితే రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించడంతో పాటు నాన్-బైలబుల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 1098 టోల్ ఫ్రీ నెంబర్ లేదా 112 కు వెంటనే సమాచారం ఇవ్వమని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ బాల్ ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ చంద్రశేఖర్ పాల్గోన్నారు.

# ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి16:** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవఅద్దుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు, ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా సంక్షేమశాఖ సీనియర్ అసిస్టెంట్ మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్జెండర్ల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా జిల్లాలో అర్హత గల 7 మంది ట్రాన్స్జెండర్లకు గుర్తింపు కార్డులు, ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ జూనియర్ అసిస్టెంట్ శ్రీరామమూర్తి, ఎఫ్.ఆర్.ఓ. ఎండి. ఫర్జానా బేగం, ట్రాన్స్ జెండర్లు తదితరులు పాల్గోన్నారు.

# పట్టణ మంచినీటి వ్యాపారీకరణకే 'అమృత్' పథకం



మంచినీరు, మురుగునీటి సదుపాయం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 'అమృత్' పథకాన్ని, దాని విషమ షరతులను రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలు చేయడానికి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర బిజెపి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10,251 కోట్ల విలువగల 281 మంచినీరు, మురుగునీటి శుద్ధి పనులను కన్సెషనరీ హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (చామ్) పద్ధతిలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పరిపాలనా అనుమతులు కూడా ఇచ్చింది. ఈ మొత్తం నిధుల్లో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2470 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2490 కోట్లు, పట్టణ స్థానిక సంస్థల వాటా రూ.590 కోట్లుగా తేల్చారు. మిగిలిన రూ.4701 కోట్ల నిధులు బాండ్లు, రుణాలు, స్టాక్ మార్కెట్, అంతర్జాతీయ ఆర్థిక సంస్థల ద్వారా సమీకరిస్తారు. రాష్ట్రంలో మొత్తం 33 పట్టణాలు, నగరాలు అమృత్ పథకాలలో ఉన్నాయి. ఇందులో మిలియన్ ప్లస్ నగరాలుగా విశాఖపట్నం, విజయవాడలు ఉన్నాయి. అమరావతిని కూడా ఈ పథకంలో చేర్చారు. ఈ పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం కేవలం రూ. 1056 కోట్లు మాత్రమే ఈ పథకం కింద ఆంధ్ర రాష్ట్రానికి నిధులు ఇచ్చింది. గత వైసిపి ప్రభుత్వం ఈ పథకం కింద నిధులు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించిందని కూటమి ప్రభుత్వం విమర్శిస్తున్నది. అందువల్ల అమృత్ నిధులు కోల్పోకుండా కేంద్రాన్ని ఒప్పించి రాష్ట్రానికి తీసుకొస్తామని కూటమి ప్రభుత్వం గొప్పగా చెపుతున్నది.

రాష్ట్ర ప్రభుత్వం అమృత్ కింద చేపడుతున్న 281 నీటి ప్రాజెక్టులకు ఎక్కువ భాగం కన్సెషనరీ హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (ప్రైవేట్ పెట్టుబడుల భాగస్వామ్యంతో ప్రాజెక్టులు చేపట్టటం) కింద సమీకరించడానికి పూనుకున్నది. ఈ మోడల్‌లో నిధులు సమీకరించడంతోపాటు పెద్ద ప్రాజెక్టుల మంచినీరు, మురుగునీటి పారుదల నిర్మాణం, నిర్వహణను కూడా ప్రైవేట్ వారికి అప్పజెప్పనున్నారు. ఇప్పటివరకు ఆంధ్ర రాష్ట్రంలో మంచినీటి నిర్వహణలో ఈ పద్ధతి అమలులోకి రాలేదు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే అమృత్ (అటల్ పునరుద్ధరణ మరియు పట్టణాల రూపాంతరీకరణ మిషన్) పథకాన్ని దేశవ్యాప్తంగా 500 నగరాల్లో అమలు చేయడానికి జూన్ 2015న ప్రారంభించారు. 2015-20 మధ్య ఐదేళ్ల కాలంలో రూ.50 వేల కోట్ల నిధులతో ప్రతిపాదించారు. ఆ తరువాత అమృత్2 పేర అక్టోబర్ 2021 నుండి 2026 వరకు రెండో దశగా కొనసాగిస్తున్నారు. ఈ ఐదేళ్లలో రూ.2,77,000 కోట్ల నిధులు ఖర్చు చేయాలని ఇందులో రూ.76760 కోట్లు కేంద్ర ప్రభుత్వ వాటాగా%%మిగిలింది రాష్ట్రాలు, స్థానిక సంస్థలు భరించాలి. మంచినీరు, మురుగునీటి పారుదల వ్యవస్థ, వరద నీటి ప్రవాహ కాలువలు, రవాణా, ఉద్యాన వనాలు వంటివి ఈ పథకంలో ఉన్నాయి. ఈ పథకంలోని నిధులన్నీ సంస్కరణలతో ముడిపెట్టి ఇచ్చేవే. తప్పనిసరిగా పట్టణ రంగంలో 11 రకాల సంస్కరణలు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలి. ప్రభుత్వం పౌరసేవల బాధ్యత నుండి క్రమేణా వైదొలగి ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేయాలి. అలాగే చేపడుతున్న పనుల్లో కనీసం 10 శాతం ప్రాజెక్టులు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి)లో చేపట్టాలి. అలాగే కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థలు వాటాలు మినహా మిగిలిన 50 శాతం బాండ్లు, రుణాలు, స్టాక్ మార్కెట్, ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థల నుండి నిధులు సేకరించాలని నిబంధనలు విధించింది. ఒకవేళ మొత్తం నీటి ప్రాజెక్ట్‌ను ప్రైవేట్ వారికి ఇస్తే ప్రాజెక్ట్ వ్యయంలో 40 శాతం కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల వయబులిటీ గ్యాప్ నిధి కింద వడ్డీ లేని రుణాన్ని రాష్ట్రానికి ఇస్తుంది. ఒకవేళ చిన్న నగరాలు, పట్టణాల్లో స్థానిక సంస్థలే మౌలిక సదుపాయాలు నిర్వహించాలంటే తప్పనిసరిగా ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఖర్చులను వినియోగదారుల నుండి పూర్తిగా రాబట్టాలి. ఉదాహరణకు మంచినీటి సరఫరాలో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఖర్చులు అంటే నీటి సరఫరా శాఖలోని ఉద్యోగుల జీతభత్యాలు, నీటి సరఫరాకి అయ్యే విద్యుత్, పంపుసెట్లు, మోటార్ రిపేర్లు, పైపులైన్ల నిర్వహణ, పాత వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటయ్యే ఖర్చుతో పాటు నీటి ప్రాజెక్టు నిర్మాణానికి తీసుకొచ్చిన అప్పులపై వడ్డీలు మొదలగు వాటిని ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కింద లెక్కించాల్సి ఉంటుంది. వీటికి సమానంగా నీటి చార్జీలు నిర్ణయించాలి. పేదలకు, మురికివాడ ల్లోని పౌరులకు ఉచితంగా మంచినీరు సరఫరా చేయకూడదు. అయితే ఇప్పటివరకు ఈ పథకంలో రూ.83,357 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ప్రజలమీద వివిధ రకాల భారాలు మోపాల్సి రావడంతో, కొన్ని ప్రాజెక్టులు ప్రైవేట్ సంస్థలకు కట్టబెటాల్సి రావడంతో కొన్ని రాష్ట్రాల్లో ఈ పథకం అమలు నత్తనడకన సాగుతున్నది. కొన్ని రాష్ట్రాలు సంస్కరణలు అమలు చేయకుండా సొంత నిధుల ద్వారానే కేంద్ర నిధులు పరిమిత స్థాయిలో పొందుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం అమృత్ పథకం షరతులను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు పూనుకుంది. ఈ పథకం ప్రారంభంలోనే అనగా 2015 లోనే చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడే అమృత్ పథకాన్ని అమలు చేసేందుకు కేంద్రంతో ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నీటి చార్జీలు పెంచుతూ 2018లో జీవో నెంబర్ 159ని విడుదల చేశారు. నెలవారీ నీటి చార్జీలే కాకుండా కొళాయి కనెక్షన్ డొనేషన్లు కూడా భారీగా పెంచింది. మురుగునీటి కనెక్షన్లపై చార్జీలు విధించారు. అలాగే రాష్ట్ర నూతన నీటి చార్జీల విధాన పత్రాన్ని విడుదల చేసింది. ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత రావడం, 2019లో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఆ జీవోను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం ఆ జీవో అమలుకు పూనుకోలేదు.ఇప్పుడు తిరిగి ఆ జీవో అమలు లేదా అలాంటి మరో కొత్త జీవో విడుదల చేయనున్నారు. ఎందుకంటే 'అమృత్' నిధులు పొందాలంటే నీటి చార్జీలు పెంచటం, కనీసం మంచి నీటి నిర్వహణకయ్యే ఖర్చును పూర్తిగా వినియోగదారుల నుండి రాబట్టడం తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం చేయాలి. ఇప్పటి వరకు మంచి నీటి చార్జీలు రాష్ట్ర వ్యాప్తం గా అన్ని మున్సిపల్ సంస్థల్లో ఒకే విధంగా లేవు. మున్సిపల్, నగరపా లక సంస్థలు నీటి కనెక్షన్ డిపాజిట్ల రేట్లు నిర్ణయించుకుంటున్నాయి. నీటి చార్జీలు పెంచాలని భావిస్తే ముందుగా మున్సిపల్ కౌన్సిల్‌లో చర్చించి నిర్ణయించిన రేట్ల ముసాయిదాను అభిప్రాయాలు, అభ్యంతరాల కోసం ప్రజల ముందుంచుతారు. ప్రజల అభ్యంతరాల అనంతరం తిరిగి మున్సిపల్ కౌన్సిల్‌లో చర్చించి చివరిగా చార్జీల పెంపుపై నిర్ణయం చేస్తారు. తరువాత జిల్లా గెజిట్లో ప్రచురిస్తారు. ఈ విధానం అమృత పథకంలో ఉన్న రాష్ట్రాలు కొనసాగటానికి వీలు ఉండదు. ఇప్పుడు దీనిని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేస్తుంది.గతంలోనే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నీటి చార్జీలు పెంపు అధికారాన్ని రాష్ట్ర చీఫ్ ఇంజనీర్‌కి బదిలీ చేశారు. ఇందుకు అనుగుణంగా మున్సిపల్ చట్టంలో కూడా సవరణలు చేయుటానికి ప్రయత్నించారు. ఇప్పుడు ఆ సవరణలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం కాబోతున్నది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు తమ పరిధిలో మంచినీటి చార్జీలను నిర్ణయించుకునే రాజ్యాంగం కల్పించిన హక్కును కోల్పోనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నీటి చార్జీల విషయంలో మున్సిపల్, నగరపాలక సంస్థలు నడుచుకునే విధంగా చట్టాలు సవరించనున్నారు. ఈ చర్య 74వ రాజ్యాంగ స్ఫూర్తిని పూర్తిగా దెబ్బతీస్తుంది. పట్టణ స్థానిక సంస్థల హక్కులను హరించి వేస్తున్నది. రాష్ట్రంలో నేడు పట్టణాలు, నగరాల్లో మంచినీటి సరఫరా అత్యంత ఘోరంగా ఉంది. రాష్ట్రంలో మొత్తం 123 మున్సిపల్ పట్టణ, నగరపాలక సంస్థలు ఉన్నాయి. ప్రతిరోజు కనీసం గంట చొప్పున మంచినీటి సరఫరా చేస్తున్న పట్టణాలు బహు కొద్ది మాత్రమే. 30 పట్టణాల్లో బోరు నీరు మాత్రమే సరఫరా చేస్తున్నారు. సగం పట్టణాల్లో రోజు విడిచి రోజు, మరికొన్ని పట్టణాల్లో మూడు లేదా నాలుగు రోజులకు ఒకసారి మంచినీరు సరఫరా చేస్తున్నారు. ప్రమాణాల ప్రకారం ఒక మనిషికి రోజుకి 135 లీటర్లు నీరు సరఫరా చేయాలి. రాష్ట్రంలో నేడు సగటున 50 లీటర్లు మించి సరఫరా చేయటం లేదు. దీన్నిబట్టి పట్టణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అంతేకాక మంచినీటి కనెక్షన్లు ఉన్నవారు కూడా చాలా తక్కువ. రాష్ట్రంలో అన్ని పట్టణాల్లో రూ.46.78 లక్షల ఆస్తి పన్ను కలిగిన ఇళ్లు ఉంటే వాటిలో 42 శాతం ఇళ్లకు మాత్రమే నీటి కనెక్షన్లు ఉన్నాయి. విశాఖ నగరంలో సుమారు రూ.5 లక్షల 60 వేల ఆస్తి పన్ను కలిగిన ఇళ్లు ఉంటే నీటి కనెక్షన్లు కేవలం 2.6 లక్షల ఇళ్లకు మాత్రమే ఉన్నాయి. సురక్షిత మంచినీరు లేక ప్రతి ఏడాది లక్షల మంది పట్టణ ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. ఇక భూగర్భ మురుగునీటి వ్యవస్థ కేవలం ఆరు నగరాల్లోనే అదే అరకొరగా ఉంది. ఈ దుస్థితి నుండి పట్టణ ప్రజలకు విముక్తి కలిగించే చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టకుండా ఇప్పుడు మంచి నీటి వ్యాపారీకరణకు సిద్ధమైంది.

భారతదేశంలో పట్టణ వ్యవస్థలో మంచినీటి సంస్కరణలు 2002 లోనే ప్రారంభమైంది. అప్పటి ప్రధాని వాజ్‌పేయి ప్రభుత్వం వీటికి బీజం వేసింది. ఆ తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జవహర్‌లాల్ నెహ్రూ పట్టణ ఆధునీకరణ పథకాన్ని (జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం)ను 2005లో ప్రారంభించింది. దేశవ్యాప్తంగా పట్టణ రంగంలో వేగంగా సంస్కరణలు అమలు చేయాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని రూపొందించింది. 2012 వరకు ఈ పథకాన్ని అమలు జరిపింది. మంచినీటి రంగంలో తీవ్ర మార్పులు తీసుకురావాలని ప్రయత్నించిన ప్పటికీ సాధ్యం కాలేదు. వామపక్షాలతో పాటు అనేక ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఈ సంస్కరణల అమలుకు వ్యతిరేకించాయి. ప్రజల నుండి కూడా వ్యతిరేకత వ్యక్తం అయింది. ఫలితంగా నీటి సంస్కరణలును కాంగ్రెస్ పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయింది. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత పట్టణాల మౌలిక సదుపాయాల అభివృద్ధి పేర రెండు పథకాలను ప్రవేశపెట్టింది. మొదటిది స్మార్ట్ సిటీలు, రెండోది అమృత పథకం.అమృత్ పథకం ముఖ్య లక్ష్యం పట్టణ రంగంలోని మున్సిపల్ సేవలన్ని టిని ప్రైవేటీకరించటమే. ముఖ్యంగా మంచినీటి రంగాన్ని పూర్తిగా ప్రైవేట్ పరం చేయటం. మంచినీటి సరఫరా బాధ్యత నుండి మున్సిపల్ నగరపాలక సంస్థలను తప్పించటం. ప్రత్యేక మంచినీటి బోర్డులను ఏర్పాటు చేయటం. ఈ బోర్డుల నిర్వహణ బాధ్యతను పూర్తిగా ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టడం. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) పేర మంచినీటి సరఫరాను ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేయటం. స్థూలంగా ఇవి ప్రపంచ బ్యాంకు ఆదేశిత సంస్కరణలే. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వీటిని వేగంగా అమలు చేసేందుకు పూనుకున్నది. రాష్ట్రంలో మొత్తం పట్టణ నీటి వ్యవస్థను వ్యాపారీకరణ, ప్రైవేటీకరణ చేయటమే వీటి 'కర్తవ్యం'గా మారింది. త్వరలో రాష్ట్రంలో మంచినీటి చార్జీలు భారీగా పెరగనున్నాయి.

# సైలెంట్ గా మారిపోయిన నందిగం




గుంటూరు, మే 16,: మాజీ పార్లమెంటు సభ్యుడు నందిగం సురేష్ ఒక్క కేసుతో ఒక పెదవులకు తాళం వేసుకున్నట్లుంది. అధికారంలో లేనప్పుడు అంటే 2019 నుంచి 2024 వరకూ ఒక వెలుగు వెలిగిన నందిగం సురేష్ ఇప్పుడు పార్టీ నేతలకు కూడా దొరకడం లేదు. జగన్ బెంగళూరు నుంచి తాడేపల్లికి వచ్చినప్పుడు అలా హాజరు వేయించుకోవడం మినహా ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. నందిగం సురేష్ పై వరస కేసులు నమోదయ్యాయి. హత్య కేసుతో పాటు మరికొన్ని కేసులు నందిగం సురేష్ మెడకు చుట్టుకున్నాయి. దీంతో కొన్ని నెలల పాటు జైలు ఊచలను లెక్కపెట్టాల్సి వచ్చింది. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత నందిగం సురేష్ మాత్రం మౌనంగానే ఉంటున్నారు.రాజధాని అమరావతి ప్రాంతంలో ఉండే ఈ యువనాయకుడు తొలిసారి బాపట్ల నియోజవర్గం నుంచి పోటీ చేసి పార్లమెంటులోకి అడుగుపెట్టాడు. చిన్నవయసులో పార్లమెంటు లోకి కాలు పెట్టడం అంటే ఎవరికీ రాని ఛాన్స్ జగన్ నందిగం సురేష్ కు ఇచ్చారు. 2019 ఎన్నికలకు ముందు వరకూ నందిగం సురేష్ అంటే ఎవరో పెద్దగా తెలియదు. రాజధాని అమరావతి ప్రాంతంలో పంటపొలాలు దగ్ధం అయిన కేసులో నందిగం సురేష్ వెలుగులోకి వచ్చారు. రాజధాని ప్రాంతానికి చెందిన నందిగం సురేష్ కు జగన్ బాపట్ల పార్లమెంటు స్థానం టిక్కెట్ ఇచ్చారు. అనూహ్యంగా గెలుపొందిన సురేష్ తర్వాత పార్టీలో కీలకంగా మారాడు. చంద్రబాబుపైనా, లోకేశ్ పైనా మీడియా డిస్కషన్స్ లో విమర్శలు చేసి మరింత పాపులారిటీ సంపాదించుకున్నారు.బాపట్ల నియోజకవర్గం ఎంపీగా ఉన్న జగన్ కు అత్యంత ఇష్టమైన నేతగా ముద్రడపడ్డారు నందిగం సురేష్. చివరకు టిక్కెట్ల విషయంలో అభ్యర్థుల ప్రకటన కూడా నందిగం సురేష్ చేత జగన్ చేయించారు. జగన్ అంటే ప్రాణం ఇచ్చేందుకైనా సిద్ధమని అనేక సార్లు కామెంట్స్ చేసిన నందిగం సురేష్ మరోసారి బాపట్ల ఎంపీగా పోటీ చేసి 2024 ఎన్నికలలో దారుణ ఓటమిని చవి చూశారు. దీనికితోడు గతంలో తాను చేసిన విమర్శలతో పాటు పలు కేసుల్లో నిందితుడిగా భావించి కూటమి ప్రభుత్వం నందిగం సురేష్ ను అరెస్ట్ చేయించింది. నెలల పాటు జైల్లో ఉండటంతో నందిగంలో ఫైర్ చల్లబడిందని అంటున్నారు. నాలుగేళ్ల పాటు మౌనంగానే ఉండటం మంచిదన్న భావనలో ఉన్నారు.నందిగం సురేష్ గతంలో ఎప్పుడూ ఇలా సైలెంట్ గా లేరు. కనీసం తాను ప్రాతినిధ్యం వహించిన బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం వైపు కూడా కన్నెత్తి చూడటం లేదు. రాజధాని ప్రాంతంలో ఉన్న తన ఇంటికే ఆయన పరిమితమయ్యారు. జగన్ తాడేపల్లికి వచ్చినప్పుడు కలవడం మినహా పెద్దగా యాక్టివ్ గా లేరని, హైదరాబాద్ టు అమరావతి ఎక్కువగా తిరుగుతున్నారని అంటున్నారు. అలాగే కూటమి ప్రభుత్వంపై విమర్శల జోరు కూడా నందిగం సురేష్ తగ్గించారు. ఎందుకంటే మళ్లీ జైలు ఊచలు పిలుస్తాయేమోనన్నభయం ఆయనను వెంటాడుతుందని అంటున్నారు. అందుకే నందిగం సురేష్ లో నాటి ఫైర్ ఏదంటూ కొందరు వైసీపీ నేతలే ప్రశ్నిస్తున్నారు. రాజకీయాలకు దూరంగా ఉండటమేంటని నిలదీస్తున్నారు.

# శాతవాహనలో లా కోర్సు...

కరీంనగర్, మే 16,: కరీంనగర్‌లోని శాతవాహన విశ్వ విద్యాలయం పరిధిలో లా కాలేజీ (న్యాయ కళాశాల) ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయగా అనుమతి కోసం కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన క్రుషి ఫలించింది. లా కళాశాల అనుమతికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. ఈ విద్యా సంవత్స రం నుండే అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి.మంది విద్యార్థులతో (రెండు సెక్షన్లు) ఎల్ఎల్ బి కోర్సు ప్రారంభం కానుంది. శాతవాహన వర్శిటీలో లా కళాశాల మంజూరు చేయాలని కోరుతూ వర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ గతంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. ఈ నేపథ్యంలో గత నెల మొదటి వారంలో ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, మాజీ మేయర్ సునీల్ రావును వెంటబెట్టుకుని బండి సంజయ్ న్యూఢిల్లీలోని కేంద్ర న్యాయశాఖ మంత్రిత్వ కార్యాలయానికి వెళ్లారు.సంబంధిత శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కలిసి లా కాలేజీని మంజూరు చేయ దంతోపాటు ఈ ఏడాది నుండే అడ్మిషన్లు ప్రారంభమయ్యేలా చూడాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. మొత్తం 120 మందితో (రెండు సెక్షన్లతో కలిపి) లా కాలేజీని నడిపేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు.బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ విషయంపై వర్చువల్ గా శాతవాహన వర్శిటీని వర్చువల్ గా తనఖీ చేయడంతో పాటు వివరణలతో కూడిన నివేదిక కోరిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా బండి సంజయ్ గుర్తు చేశారు. బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు వివరణాత్మక నివేదికను పంపినట్లు తెలిపారు. కాలేజీ అను మతికి ఆమోదం తెలపడంతోపాటు వచ్చే విద్యా సంవత్సరం నుండే ఎల్ ఎల్ బీ కోర్సును ప్రారంభానికి అనుమతి ఇవ్వడం గమనార్హం. మూడేళ్ల లా డిగ్రీకి అనుమతులు లభించింది. 2025-26 అకాడమిక్ ఇయర్ నుండి తరగతులు ప్రారంభంఅవుతాయి., కొత్త కోర్సుల మౌలిక ఏర్పాటులో విశ్వవి ద్యాలయం ముందుకు సాగు తుంది. తొడ్పా టు అందించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్ కి, కేంద్ర మంత్రి బండి సంజయకుమార్‌కి కేంద్ర చట్ట,న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ కి కృతజ్ఞతలు తెలిపారు

# ఏపీ సీఎంని ఆత్మీయ ఆలింగనం చేసుకున్న బండ్ల గణేష్..



కమెడీయన్‌గా, నిర్మాతగా తెలుగు ప్రేక్షకులకి దగ్గరయ్యాడు బండ్ల గణేష్. పవన్ కళ్యాణ్ వీరభక్తుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఏదైన సభలో పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడమంటే గంటల తరబడి మాట్లాడుతుంటాడు. అయితే బండ్ల గణేష్ సినిమాలు తీసి చాలా కాలం అవుతోంది. చాలా గ్యాప్ తరువాత సరిలేరు నీకెవ్వరు అనే సినిమాలో వెరైటీ పాత్రలో కనిపించి మెప్పించాడు. అయితే ఆ పాత్రపై చాలా విమర్శలు రాగా, ఇంకోసారి అలాంటి పాత్రల జోలికి వెళ్లనని అన్నాడు. రాజకీయాలకు ఇక దూరం అని బండ్ల గణేష్ ప్రకటించిన మళ్లీ రాజకీయాలతోనే బిజీగా ఉంటున్నాడు. తాజాగా ఆయన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని కలిసారు. చంద్రబాబుకి వీరాభిమాని అయిన బండ్ల గణేష్ తాజాగా ఆయనని కలిసి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు.ఆ సమయంలో బండ్ల గణేష్ ముఖంలో సంతోషంతో పాటు కృతజ్ఞత స్పష్టంగా కనిపిస్తోంది.బండ్ల గణేష్ ఇటీవల మాట్లాడుతూ..ఏడేళ్లుగా అంతు చిక్కని పరిష్కారం ఒకటి చంద్రబాబు వలన నిమిషాల్లో సమసిపోయిందని.. ఆ పని రెండు రోజుల్లోనే పూర్తయ్యిందని.. అది చంద్రబాబు ఘనత అని ఇటీవల గణేష్ వెల్లడించిన సంగతి తెలిసిందే.తాను ఒక పెద్ద సమస్యలో చిక్కుకున్నప్పుడు ఓ వ్యక్తి తనని ఆదుకుంటానని చెప్పి హ్యాండ్ ఇచ్చాడు. ఆ సమయంలో నా భార్య చంద్రబాబు గారిని కలవమని సలహా ఇచ్చింది. నేను వెంటనే రాజగోపాల్ అన్నను సంప్రదించి ఆయన ద్వారా బాబుగారి అపాయింట్‌మెంట్ తీసుకున్నా. బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుండి జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి వెళ్లే ముందు ఆయన్ని కలిశాను. నా సమస్య విన్న వెంటనే ఆయన నన్ను సంబంధిత అధికారి దగ్గరకు పంపించారు. నమ్మండి నమ్మకపోండి, ఏడేళ్లుగా నాకు అంతుచిక్కని, సమస్య కేవలం నిమిషాల్లోనే సమసిపోయింది. ఆ పని కూడా రెండు రోజుల్లోనే పూర్తయింది అని బండ్ల గణేష్ ఆనాటి సంఘటనను చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకల సందర్భంగా పంచుకున్నారు.

# రక్షణ బలగాలకు ఆత్మస్థైర్యం

**ఆలయాల్లో పూజలు..సర్వమత ప్రార్థనలుజనసేనాని పవన్ కళ్యాణ్ వెల్లడి**

అమరావతి,మే16 : జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి యావత్ దేశాన్ని కదిలించిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. జాతీయ భద్రత కోసం జనసేన ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని అన్నారు. సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం ప్రకటిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఇలాంటి సమయంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద మూలాలపై, వారికి సహకరిస్తున్న పాకిస్థాన్ ఆర్మీపై దాడులు చేసి ఉగ్రమూకలను అంతం చేసి తిరుగులేని ధైర్య సాహసాలను భారత బలగాలు ప్రదర్శించాయని పవన్ కల్యాణ్ చెప్పారు. భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశానికి, మన రక్షణ బలగాల రక్షణ కోసం పూజలు చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. తమిళనాడులోని దేవసేనాని సుబ్రహ్మణ్య స్వామి వారి 6 షష్ఠ షణ్ముఖ ఆలయాల్లో, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 4 సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ వారి ఆలయంలో, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో, ఇతర ఆలయాలు, మసీదుల్లో, చర్చిల్లో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ క్రమంలో జనసేన నేతలకు, జనసైనికులను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. మతాలకు అతీతంగా ఈ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేందుకు, ఉగ్రవాదాన్ని తుద ముట్టించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా, బలంగా నిలబడుదాం, భారత దేశపు ఐక్యతను చాటి చెబుదామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

**అన్నవరం సత్య దేవుని సన్నిధిలో అపచారం**

**డస్ట్ బిన్ లో మద్యం సీసాలు ప్రత్యక్షం**

అన్నవరం: : అన్నవరం దేవస్థానంలో అపచారం జరిగింది. సత్యదేవుని సన్నిధిలో ఉన్న డస్ట్ బిన్ లలో ఖాళీ మద్యం సీసాలు( బీరుసీసాలు) కనిపించాయి. కొండ పైన ఇఓ కార్యాలయం ఎదుట వున్న, ఇఓ, చైర్మన్, కార్ పార్కింగ్ వద్ద ఈ అపచారం చోటు చేసుకుంది. అన్నవరం దేవస్థానం లో భద్రతాసిబ్బంది లోపమో?? అధికార్లు నిర్లక్షమో... సత్యదేవుని సన్నిధిలో పూర్తిగా పవిత్రతకు భంగం కలిగించే విధంగా ఉన్నాయి. దేవస్థానం నిఘా విభాగం అధికారులు మొద్దు నిద్రపోతున్నారని పలువురు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



# కష్టజీవుల ఉసురు

'కూలి కోసం.. కూటి కోసం పట్టణంలో బతుకుదామని.. బయలుదేరిన బాటసారికి.. ఎంత కష్టం ఎంత కష్టం' అన్న మహాకవి శ్రీశ్రీ ఆవేదన దాదాపు ప్రతిరోజూ రహదారుల మీద రక్తమోడే దృశ్యంగా కనిపిస్తూనే ఉంది. ఉన్న ఊళ్లో ఉపాధి దారి కనిపించక బతుకు తెరువుకు దూరప్రాంతాలకు తరలివెళ్లే కార్మికులు తరచూ రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతుండడం అత్యంత విషాదకరం. ప్రతిరోజూ చిన్నదో పెద్దదో ప్రమాదం జరగడం, ఎక్కువ సందర్భాల్లో పొట్టకూటికి పనికి వెళ్లే కార్మికులే బలవ్వడం వార్తల్లో చూస్తూనే ఉన్నాం. గత పది రోజుల్లో రాష్ట్రంలో దాదాపు 25 మంది పనికి వెళుతూనో, వస్తూనో ప్రమాదాలకు గురై, ప్రాణాలు కోల్పోయారు. రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబాల్లో ఇంటిని నడిపే మనిషి అర్ధాంతరంగా చనిపోతే- మిగిలిన ఆ ఇంటిల్లిపాది భవిష్యత్తూ అంధకార బంధురమే అవుతుంది. ప్రతి ఏటా దేశంలో లక్షలాది కుటుంబాలకు ఇలాంటి దుర్భర పరిస్థితి దాపురిస్తోంది. ప్రపంచంలోని వాహనాల్లో మనదేశంలో ఉన్నవి ఒక్క శాతం కాగా, వాహన ప్రమాదాల్లో చనిపోతున్న వారి సంఖ్య 11 శాతం. మన రోడ్డు భద్రతా వ్యవస్థలోని లోపాలను, ప్రమాణాల్లోని డొల్లతనాన్ని ఈ లెక్క వెల్లడి చేస్తోంది. ప్రమాద బాధితుల్లో పేదల, కార్మికుల సంఖ్య గ్రామాల్లో లభించని ఉపాధిని, రక్షణనివ్వలేని రవాణా వ్యవస్థని వేలెత్తి చూపుతోంది. ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాద మరణాలు తగ్గుతుండగా, మన దేశంలో మాత్రం పెరుగుతున్నాయి. 108 దేశాల్లో రోడ్డు ప్రమాదాలు తగ్గాయని, భారతదేశంలో మాత్రం 15 శాతం పెరిగాయని ఐక్యరాజ్య సమితి గతేడాది తన నివేదికలో పేర్కొంది. మనదేశంలో రోడ్డు ప్రమాదాల్లో ఏటా రెండు లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. గాయపడ్డ వారి సంఖ్య దీనికి రెట్టింపు ఉంటుంది. 'ఇది యుద్ధాల్లో, ఉగ్రవాద దాడుల్లో చనిపోతున్న వారి సంఖ్య కన్నా చాలా ఎక్కువ." అని ఇటీవల కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. తక్కువ, మధ్యస్థ ఆదాయాలు ఉన్న దేశాల్లోనే ఎక్కువ వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని ఒక అధ్యయనం చెబుతోంది. రహదారులు సరిగ్గా లేకపోవడం, భద్రతా ప్రమాణాల్లోని లోపాలూ అధిక ప్రమాదాలకు కారణం. చాలీచాలని ఆదాయం పొందే వ్యవసాయ కార్మికులు, ఇతర కార్మికులు పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు అభద్ర ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఈ పరిస్థితే ఎక్కువ సందర్భాల్లో ప్రమాదాలకు దారి తీస్తోంది. విస్తారమైన గ్రామీణ ప్రాంతం ఉన్న మన దేశంలో, రాష్ట్రంలో ఉన్నచోటనే పనిని కల్పిస్తే చాలావరకు ప్రమాదాలను నివారించవొచ్చు. ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడం, గరిష్టంగా పనిదినాలు, వేతనాలు కల్పించటం గ్రామీణ వలసల నివారణకు మేలైన పరిష్కారం. కానీ, బిజెపి ప్రభుత్వం%ొ% గ్రామీణ ప్రజలకు ఉపాధిని ఒక హక్కుగా కల్పించిన చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ వస్తోంది. గ్రామీణ ఉపాధి నిధులను ఏటేటా దిగ్గోస్తోంది. రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా చర్యలు తీసుకోవాలి. నాణ్యమైన రహదారుల నిర్మాణం, భద్రతా ప్రమాణాల పాటింపు ఖచ్చితంగా చేపట్టాలి. పరిమితికి మించిన ప్రయాణాలు చేయకుండా ఉండటానికి, వస్తు రవాణా వాహనాల్లో మనుషులు ఎక్కకుండా చేయటానికి నిబంధనలను కఠినతరం చేయడంతోనే సమస్య పరిష్కారం అయిపోదు. అలాంటి ప్రయాణాలు చేయని పరిస్థితిని కల్పించాలి. గ్రామీణ ఉపాధి కల్పనలో వ్యవసాయరంగం కీలకపాత్ర వహిస్తున్నదన్న ఎరుకతో దాని అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలి. గ్రామీణ శ్రామికులకు గౌరవ జీవితం కల్పిస్తామని చెప్పిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అందుకు బాటలు పరిచే ఉపాధి హామీ చట్టం పటిష్టంగా అమలయ్యే పూనిక వహించాలి. రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు తక్షణం రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించి, ఆసరాగా నిలవాలి. పొట్టకూటికి వలస పోయే దుర్భర స్థితి నుంచి గ్రామాలను రక్షించటానికి.. ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయటం ఒక్కటే తక్షణ పరిష్కారమని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి. దానిని నిర్వీర్యం చేయటమే విధిగా పెట్టుకున్న కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, అవసరమైన ప్రతిచోటా, అవసరమైన ప్రతి మనిషికీ పని కల్పించాలి.

## శ్రమ దోపిడికి గురవుతున్న ఉపాధి కూలీలు

**-ఉపాధి కూలీ రోజు కేవలం రూ.50 మాత్రమే పడుతుంది,ఇది చాలా అన్యాయం**

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**



మంథని ప్రతినిధి,మే 16: ఉపాధి కూలీలు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు పనిచేసిన రోజు కూలి కేవలం 50 రూపాయలు మాత్రమే పడుతుండడంతో ఉపాధి కూలీలు శ్రమ దోపిడికి గురవుతున్నారని ఇది చాలా అన్యాయమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ ఆరోపించారు. శుక్రవారం మంథని మండలం దుబ్బ పల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ ప్రదేశాన్ని బూడిద గణేష్ సందర్శించి కూలీలతో సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కూలీలను నట్టేట ముంచుతుందని విమర్శించారు. వేసవికాలంలో ఎంతో కొంత ఆర్థికంగా ఊరట నిస్తుందని ఆశించి ఉపాధి పనికి వస్తే కూలి గిట్టుబాటు కాకపోతే నిరుపేద కూలీలు ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. కూలీల అవస్థలకు మోడీ ప్రభుత్వ విధానాలే కారణమని దుయ్యబట్టారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రతి కూలికి కూలి పడే విధంగా చర్యలు తీసుకోవాలని బకాయి వేతనాలు విడుదల చేయాలని పని ప్రదేశంలో కనీస సౌకర్యా లు కల్పించాలని కూలీలకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 20న ఉపాధి హామీ సమస్యల పరిష్కారం కొరకు జిల్లా మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో ఉపాధి కూలీలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# రేషన్ కార్డుల ఏరివేత



హైదరాబాద్, మే 16,: తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యల్లో నిజముంది. ఎందుకంటే రెండు రాష్ట్రాల్లో పథకాలను పొందుతూ, రెండు రాష్ట్రాల రేషన్ కార్డులు ఉన్న వారు అనేక మంది ఉన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు వచ్చి స్థిరపడినా అక్కడ సొంత ఇల్లు.. ఇక్కడ ఉపాధి కోసం వచ్చిన వారు రెండు చోట్ల రేషన్ కార్డులు తీసుకుంటున్నారు. రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు అందించే పథకాలు అందుకుంటున్నారు. నిజంగా ఇది దురదృష్టకరమే. ప్రజాధనం పక్కదోవపట్టడమే అవుతుందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతుంది. దీనిపై రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు సీరియస్ గా తీసుకుని కేవలం ఒక రాష్ట్రంలోనే రేషన్ కార్డులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఉచిత పథకాలు అందాలన్నారు. అప్పుడే ప్రభుత్వ పథకాలకు సార్థకత చేకూరతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే బియ్యం అమ్ముకునే వారికి ఎందుకు ఇవ్వాలని ఆయన వేసిన ప్రశ్నలో కూడా అర్థం ఉంది. తెలంగాణలో కోటి పది లక్షల కుటుంబలు ఉంటే పొరుగు రాష్ట్రానికి చెందని వారికి కూడా ఇక్కడ రేషన్ కార్డులన్నాయన్నారు. దీనివల్ల అక్కడా, ఇక్కడా బియ్యం తీసుకోవడంతో అవి పక్కదారి పట్టే అవకాశముంది. అదే సమయంలో రెండు చోట్ల పథకాలను అందుకుంటుంటే ప్రభుత్వ ఖజానాపై కూడా భారం పడే అవకాశముంటుంది. ఒకరు ఒక రాష్ట్రంలోనే సంక్షేమ పథకాలను పేదలు అందుకోవాల్సి ఉంటుందికానీ అర్హతలులేని వారు కూడా అనేక మంది ఉచితాలు పొందుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో రెండుచోట్ల రెండు ఓట్లు ఉన్నాయి. వేర్వేరు సార్లు ఎన్నికలు జరుగుతుండటంతో అక్కడకు వెళ్లి ఓటేస్తారు. ఇక్కడా తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. ఎన్నికల కమిషన్ ఒకే రాష్ట్రంలో ఒకేచోట మాత్రమే ఓటు హక్కు ఉండాలన్ననిబంధన పెట్టింది. ఇప్పుడు అలాగే పథకాలను కూడా ఎక్కడో ఒకచోట మాత్రమే తీసుకునే అవకాశం కల్పిస్తే నిజమైన పేదలకు పథకాలు అందుతాయి. ప్రభుత్వాలకు కూడా కొంత వెసులుబాటు లభిస్తుందని భావిస్తున్నారు. దీనిపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుని విచారణ జరపాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండేలా చర్యలు తీసుకుంటే చాలా వరకూ ఖజానా పై భారం తగ్గుతుందని ఉన్నతాధికారులు కూడా చెబుతున్నారు.

## మనసారా నవ్వండి.. బీపీని అదుపులో ఉంచుకోండి

**–నేడు ప్రపంచ రక్తపోటు దినోత్సవం**




ప్రతి సంవత్సరం, రోగులలో హైపర్‌టెన్షన్ పరిస్థితి గురించి అవగాహన కల్పించడానికి మే 17న ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. హైపర్‌టెన్షన్ ఇప్పుడు సాధారణ సమస్యగా మారినప్పటికీ, రోగులలో ఈ వ్యాధి గురించి అవగాహన చాలా తక్కువగా ఉంది. హైపర్‌టెన్షన్ అనేది ధమనుల గోడలపై రక్తం యొక్క శక్తి చాలా ఎక్కువగా ఉండే పరిస్థితి. హైపర్‌టెన్షన్‌ను సాధారణంగా 140/90 స్థాయి కంటే ఎక్కువగా ఉన్న రక్తపోటు స్థాయిలుగా అర్థం చేసుకుంటారు మరియు స్థాయి 180/120 అయితే అది తీవ్రంగా పరిగణించబడుతుంది. సాధారణంగా, హైపర్‌టెన్షన్ లేదా అధిక రక్తపోటు ఎటువంటి లక్షణాలను కలిగి ఉండవు కానీ చాలా కాలం పాటు చికిత్స చేయకుండా వదిలేస్తే, ఇది వాస్తవానికి గుండె పరిస్థితులు మరియు స్ట్రోక్ వంటి వ్యాధులకు దారి తీస్తుంది. అధిక రక్తపోటు అనేది చాలా మంది సీనియర్ సిటిజన్లు ఎదుర్కొంటున్న ఒక సాధారణ సమస్య, అయినప్పటికీ, పెరుగుతున్న పని ఒత్తిడి మరియు నిశ్చల జీవనశైలితో, చాలా మంది యువకులు కూడా రక్తపోటుకు గురవుతారు. వరల్డ్ హైపర్‌టెన్షన్ లీగ్ ద్వారా 2005లో ప్రపంచ హైపర్‌టెన్షన్ డే ఉనికిలోకి వచ్చింది. వరల్డ్ హైపర్‌టెన్షన్ లీగ్ అనేది 85 జాతీయ హైపర్‌టెన్షన్ సొసైటీల గొడుగు సంస్థ. అప్పటి నుంచి మే 17ని ప్రపంచ రక్తపోటు దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రతి సంవత్సరం, ప్రపంచ హైపర్‌టెన్షన్ డేని విభిన్న థీమ్‌తో జరుపుకుంటారు మరియు కోవిడ్ మహమ్మారిలో రక్తపోటు గురించి రోగులకు అవగాహన కల్పించాల్సిన అవసరం మాత్రమే పెరిగింది. ఈ వార్షిక ఆచారం ద్వారా, వరల్డ్ హైపర్‌టెన్షన్ లీగ్ తీవ్రమైన పరిణామాలను నివారించడానికి రక్తపోటు యొక్క ముందస్తు నిర్ధారణ యొక్క ప్రాముఖ్యతపై వెలుగునిస్తుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు స్థాయిలు మెయింటైన్ అవుతాయని నిపుణులు సూచిస్తున్నారు. వ్యాయామంతో పాటు, ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం వ్యాధులను దూరంగా ఉంచడంలో చాలా దూరంగా ఉంటుంది. ప్రజలు తమ హైపర్‌టెన్షన్ మందులను సాధారణ స్థాయికి చేరుకున్న తర్వాత వారి స్వంతంగా ఆపకూడదని గమనించడం అత్యవసరం. ఇది రోగుల పరిస్థితిని మరింత దిగజార్చుతుంది మరియు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.

## బాలికలను వేధించిన యువకుడిపై కేసు నమోదు



హైదరాబాద్, మే 16 : మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్‌లో బాలికలను (ఇద్దరు అక్కాచెల్లెళ్లు) వేధించినందుకు ఓ యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు వివరాలు.. అవినాష్‌రెడ్డి అనే యువకుడు ఇన్‌స్టాగ్రామ్‌లో తోబుట్టువుల్లో ఒకరితో పరిచయం ఏర్పరుచుకుని స్నేహం కొనసాగించాడు. ఆ తర్వాత ప్రేమను ప్రతిపాదించడంతో ఆమె కూడా అంగీకరించింది. అవినాష్ మెల్లగా ఆమె సోదరిపై కూడా ఆసక్తి ఉందని చెప్పడం ప్రారంభించాడు. ఆమె ప్రైవేట్ ఫొటోలు, వీడియోలు చూపించి బెదిరించడం ప్రారంభించాడు. ఆమె తన సోదరిని అలాగే ఇంట్లోని బంగారు ఆభరణాలను తీసుకువస్తే ఫొటోలు, వీడియోలను తొలగిస్తానని చెప్పాడు. వేదింపులు ఎక్కువ అవడంతో బ్లాక్ మెయిల్ భరించలేని బాలిక ఇంట్లో ఆత్మహత్యకు ప్రయత్నించింది. కుటుంబ సభ్యులు రక్షించి ఆస్పత్రికి తరలించారు. బాలికల తండ్రి ఫిర్యాదు ఆధారంగా ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# 19 వేల కోట్లతో మెట్రో సెకండ్ ఫేజ్



హైదరాబాద్, మే 16,: హైదరాబాద్ మెట్రో రైలు రెండవ దశలోని రెండవ భాగం (2బి) 86.5 కిలోమీటర్ల మేర మూడు మార్గాల్లో విస్తరించనుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ను హెచ్ఏఎంఎల్ ఆమోదించింది. త్వరలో మంత్రివర్గ ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తారు. ఈ ప్రాజెక్టులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాటు బ్యాంకుల రుణాలు, పీపీపీ విధానం ద్వారా కూడా నిధులు సేకరించనున్నారు. మెట్రో రైలు రెండవ దశలోని రెండవ భాగం (2బి) విస్తరణ ప్రణాళిక దాదాపు 19 వేల కోట్ల రూపాయల వ్యయంతో రూపొందించబడింది. ఈ ప్రతిపాదిత విస్తరణలో భాగంగా, మూడు ప్రత్యేక మార్గాల్లో మొత్తం 86.5 కిలోమీటర్ల మేర మెట్రో రైలు సేవలను విస్తరించనున్నారు. ఈ కొత్త మార్గాల్లో జేబీఎస్ నుండి మేడ్చల్ వరకు, జేబీఎస్ నుండి శామీర్‌పేట వరకు, అలాగే శంషాబాద్ విమానాశ్రయం నుండి ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో రైలు మార్గాలను అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) బోర్డు ఆమోదించింది, దీనికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షత వహిస్తున్నారు. ఆమోదం పొందిన నివేదికను ఇప్పుడు ప్రభుత్వం పరిశీలిస్తోంది, మరియు త్వరలో జరగబోయే మంత్రివర్గ సమావేశంలో ఆమోదం పొందిన తర్వాత, ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రతిపాదించిన మూడు మార్గాల కోసం ప్రత్యేక డీపీఆర్ లను రూపొందించారు. మునుపటి ప్రణాళికల్లో జేబీఎస్-శామీర్‌పేట , జేబీఎస్-మేడ్చల్ మార్గాల్లో డబుల్ డెక్ నిర్మాణాన్నిచేపట్టాలని భావించారు, ఇక్కడ ఒకే స్తంభంపై రెండు అంతస్తుల్లో రవాణా సౌకర్యాలు ఉండేలా డిజైన్ చేయాలనుకున్నారు..ఒక అంతస్తులో రహదారి, మరొకటి మెట్రో రైలు కోసం. అయితే, స్టేషన్లు అధిక ఎత్తులో ఉండటం వలన ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతుందని భావించి, హెచ్ఏఎంఎల్ ఈ ప్రతిపాదనను విరమించుకుంది. కొత్త ప్రతిపాదనల ప్రకారం, జేబీఎస్ నుండి కార్ఖానా, అల్వాల్, హకీంపేట, తూంకుంట మీదుగా శామీర్‌పేట వరకు 22 కిలోమీటర్ల మేర మెట్రో మార్గాన్ని నిర్మించనున్నారు. ఇక్కడ.. హకీంపేట ఎయిర్ ఫోర్స్ స్టేషన్ రన్‌వే రహదారికి సమీపంలో ఉండటంతో.. భద్రతా కారణాల దృష్ట్యా ఎలివేటెడ్ మార్గానికి రక్షణ సంస్థలు అభ్యంతరం తెలిపాయి. దీని కారణంగా.. ఈ మార్గంలో దాదాపు కిలోమీటరున్నర దూరం వరకు భూగర్భ మార్గంలో మెట్రో రైలును నిర్మించాలని నిర్ణయించారు. రన్‌వే కింద నుండి మెట్రో రైలు వెళ్లేలా తుది డిజైన్‌ను రూపొందించారు. జేబీఎస్ నుండి తాడ్ బండ్, బోయిన్ పల్లి, సుచిత్ర, కొంపల్లి మీదుగా మేడ్చల్ వరకు 24.5 కిలోమీటర్ల మేర మెట్రో మార్గాన్ని ప్రతిపాదించారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ కొన్ని ఆంక్షలు విధించడంతో, ఈ మార్గంతో పాటు శామీర్‌పేట మార్గం కూడా జేబీఎస్ నుండి ప్రస్తుతం ఉన్న మెట్రో మార్గం కంటే తక్కువ ఎత్తులో వెళ్లేలా ప్రణాళిక చేశారు. జేబీఎస్ ను మూడు మార్గాలకు అనుసంధానం చేస్తూ ఒక ప్రధాన రవాణా కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ మార్గాలను రూపొందించారు. శంషాబాద్ విమానాశ్రయం నుండి ఫ్యూచర్ సిటీ వరకు 40 కిలోమీటర్ల మేర మెట్రో మార్గాన్ని ప్రతిపాదించారు. ఇక్కడ విమానాశ్రయంలోని టెర్మినల్ స్టేషన్ భూగర్భంలో ఉంటుంది. ఈ మార్గంలో, రావిర్యాల ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ మార్గంలో మెట్రో రైలు వెళ్తుంది.

అక్కడి నుండి, ప్రభుత్వం ప్రతిపాదించిన కొత్త గ్రీన్ ఫీల్డ్ రహదారి మధ్యలో 18 కిలోమీటర్ల మేర భూగర్భ మార్గంలో వెళ్లేలా డీపీఆర్ ను రూపొందించారు. ఈ ప్రతిష్టాత్మక రెండవ దశలోని రెండవ భాగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చేపట్టేలా డీపీఆర్ ను రూపొందించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధుల్లో రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం, కేంద్ర ప్రభుత్వం 18 శాతం భరించేలా ప్రతిపాదించారు. మిగిలిన 48 శాతం నిధులను బ్యాంకుల నుండి రుణాలుగా సేకరిస్తారు. మరో 4 శాతం నిధులను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (పీపీపీ) విధానంలో సేకరించాలని యోచిస్తున్నారు.



# ఒకే దేశం.. రెండు ఆపరేషన్లు

పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులను మట్టుబెట్టాలన్న లక్ష్యంతో మొదలైన ఆపరేషన్ సిందూర్ నాలుగు రోజుల తర్వాత ఇరుదేశాల కాల్పుల విరమణతో ముగిసింది. కానీ, భారతదేశంలో మావోయిస్టులుగా మారిన మన దేశ పౌరులను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం మొదలుపెట్టిన 'ఆపరేషన్ కగార్' మాత్రం ఇంకా ముగియలేదు. దండకారణ్యం నేటికీ నెత్తురోడుతూనే ఉన్నది. దీన్ని ఆపవచ్చు, ఆపాలి కూడా. వరంగల్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లక్షలాది మంది ప్రజల సమక్షంలో ఇదే మాట చెప్పారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలమందితో బయల్దేరి వెళ్తుండగా హుజూరాబాద్‌ప్రాంతంలో వలంటీర్ల సాయంతో ఆగిపోయిన వాహనాలను క్లియర్ చేస్తున్న క్రమంలో కొంతమంది మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు నన్ను కలిశారు. 'మీరు మమ్మల్ని నాడు రక్షించకపోతే మేమెప్పుడో కనుమరుగయ్యేవాళ్లం. నేడిలా ఉండే వాళ్లం కాద'ని ఎంతో ఉద్వేగంతో చెప్పారు.వీరు.. రెండు దశాబ్దాల కిందట నేను కరీంనగర్ ఎస్పీగా పనిచేస్తున్న కాలంలో హుజూరాబాద్, హుస్నాబాద్ ప్రాంతంలో తలపెట్టిన పరివర్తన సదస్సుల వల్ల మిలిటెంట్ కార్యకలాపాలు మానేసి ఆయుధాలు, అడవిని వీడి జనజీవన స్రవంతిలో కలిసినవారే. నాడు ఎల్కతుర్తి, హుస్నాబాద్, సైదాపూర్, కోహెడ, చిగురుమామిడి, ఇల్లంతకుంట జమ్మికుంట ప్రాంతాలకు చెందిన అనేకమంది సాయుధులైన నక్సలైట్ల కుటుంబాలను నేను స్వయంగా కలిశాను. ప్రభుత్వ ప్రోత్సాహంతో వారిని జనజీవన స్రవంతిలో కలిపేలా, రక్తపా తం జరగకుండా పలు కార్యక్రమాలను నాడు చేప ట్టాం. వారితో చర్చించి, వారి సమస్యలను అర్థం చేసుకొని, వారికి అవసరమయ్యే సహకారాన్ని అందించి, ఒప్పించి తమంతట తామే లొంగిపోయేలా ఎలా కృషి చేశామో నాటి రోజులు నా కండ్లముందు మెదిలాయి.సరిగ్గా 22 ఏండ్ల తర్వాత ఏప్రిల్ 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగిస్తూ.. 'ఆపరేషన్ కగార్' పేరుతో జరుగుతు న్న హింసను ఆపాలని, మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలని ప్రకటించడం నిజంగా చరిత్రాత్మకం. కర్రెగుట్టలో గత నెల రోజులుగా కేంద్రం చేస్తున్న ఆపరేషన్ కగార్ మన దేశ పౌరులపై మన కేంద్ర ప్రభుత్వమే ప్రకటించిన యుద్ధం. దేశంలో ప్రజాస్వామికవాదులు, హక్కుల నేతలు, మేధావులు, బుద్ధిజీవులు, ప్రతిపక్ష నాయకులు కూడా ఆపరేషన్ కగార్‌ను వ్యతిరేకిస్తున్నారు. అయినా కేంద్రం పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయాలను అమలుచేస్తూ అడవిలో చిక్కుకున్న మావోయిస్టులను ఏ అవశేషాలు లేకుండా మట్టుబెట్టాలని మొండిగా వ్యవహరిస్తున్నది. హింస ఏ రూపంలో ఉన్నా అడ్డుకోవాలి. అంతేకానీ, హింసను హింస ద్వారానే (అదీ మన పౌరులపై) ముగించాలనుకోవడం సరైనది కాదు. యుద్ధం వద్దని, చర్చలకు పిలవాలని, ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆలోచించాలని ప్రత్య ర్థి కోరిన తర్వాత కూడా యుద్ధమే చేయాలనుకోవడం ఆమోదయోగ్యం కాదు. ఇది మన బిడ్డలను మనమే చంపుకొంటున్నామనడానికి ఉదాహరణ.

నేను సుమారు పదేండ్ల పాటు బెల్లంపల్లి, వరంగల్, కరీంనగర్, అనంతపురం వంటి దట్టమైన అటవీ ప్రాం తాల్లో ఐపీఎస్‌గా పనిచేశాను. ఆ సమయంలో నక్సలైట్లు, మిలిటెంట్లుగా అడవిలో ఉన్నవారు, ఈ రోజు చాలామంది రాజకీయ నాయకులుగా, వ్యాపారవేత్తలు గా, ఉద్యోగులుగా, వ్యవసాయదారులుగా సమాజంలో గౌరవంగా బతుకుతున్నారు. వీరిని తెలంగాణ ఉద్య మం కూడా చాలా ప్రభావితం చేసింది. కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో పర్యటించిన ప్రతీసారి చాలామంది మిత్రులు కలిసి ఈ విషయాన్ని నాతో పంచుకుంటుంటారు. అయితే ఇది అంత సులువుగా సాధ్యం కాలేదు.ప్రాణాలకు తెగించి, అడవిలో నక్సలైట్లు ఉన్నచోటుకే వెళ్లి, వారిని కలిసి, మాట్లాడి ఒప్పించడం అంటే మాటలు కాదు. అలాంటి ప్రయత్నాల్లో కొన్నిసార్లు కాల్పులు కూడా జరిగాయి. ఇరువైపులా ప్రాణాలు పోయాయి. ఈ విధంగా ప్రయత్నించిన నాలాంటి చాలామంది అధికారులు వారికి టార్గెట్‌గా మారారు. కుటుంబాలతో సహా భారీ మూల్యం నేటికీ చెల్లించుకుంటూనే ఉన్నాం.వాస్తవానికి చాలామంది మావోయిస్టులు రాజ్యంపై యుద్ధం చేయడానికో లేదా రాజ్యాన్ని ఓడించాలనే లక్ష్యంతోనో అడవిబాట పట్టలేదు. వ్యక్తిగతంగా ఎదుర్కొన్న అవమానాలు, వ్యవస్థలో ఉన్న లోపాలను చూసి బాధింపబడినవారు, భూస్వాముల ఆగడాలు, వివక్షను సహించనివారు, అధికారుల దోపిడీని, దౌర్జన్యాలను ఓర్వలేనివారు సిద్ధాంతం పట్ల ఆకర్షితులై వెళ్లారు. అడవిలో ఉన్న వారికి కూడా తెలుసు వారు రాజ్యాన్ని ఓడించలేరని, అదంత సులువు కాదని. కానీ, వెళ్లిన తర్వాత తిరిగివచ్చే అవకాశం లేక అక్కడే చిక్కుకుపోతారు. నక్సలైట్లు, మిలిటెంట్లకు లొంగిపోయే అవకాశం కల్పించి, ప్రతిభ ఆధారంగా వారికి సహాయం లేదా ఉపాధి కల్పించి, పోలీసు వేధింపులను ఆపి, అవసరమైతే వ్యవసాయ భూమిని కూడా ఇచ్చే వెసులుబాటు కల్పిస్తే వారు కచ్చితంగా జనజీవన స్రవంతిలో కలిసేందుకు అంగీకరిస్తారు.పదేండ్ల పాటు నేను పని చేసిన అటవీ ప్రాంతాల్లో ప్రభుత్వాలు, అధికారులు చేసింది సరిగ్గా ఇదే. హుస్నాబాద్, హుజూరాబాద్, కరీంనగర్, వేములవాడ, వరంగల్, ములుగు వంటి ప్రాంతాల్లో, 2002 కాలంలో చావుకు భయపడకుండా అడవుల్లోకి వెళ్లి వారిని, వారి కుటుంబాలను కలిసి 'అజ్ఞాతం-స్వేచ్ఛ', 'పరివర్తన సదస్సు', 'నిమ్మజ్జనం' వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా సాయుధులైన నక్సలైట్లకు జీవనాధారం చూపి, వారికి కావాల్సిన సహకారం అందించి వేల మందిని లొంగిపోయేలా చేసి, జనజీవన స్రవంతిలో మేము కలుపగలిగాం. అంతేకాదు, దేశంలోనే మొదటిసారిగా దాదాపు వంద మందికి పైగా మిలిటెంట్లు ఆయుధాలతో సహా ప్రభుత్వం ముందు లొంగిపోయేలా కృషిచేశాం.2004లో వరవరరావు, హరగోపాల్, కన్నాభిరాన్ వంటి మేధావులతో ఏర్పడిన పీస్ కమిటీ (కమిటీ ఆఫ్ కన్సర్న్డ్ సిటిజన్స్) సూచన మేరకు ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపింది. అవి సఫలమయ్యాయి. కానీ, ఒప్పందం ప్రకారం మావోయిస్టులు ఆయుధా లు విడువకపోవడంతో యథావిధిగా ప్రజాకోర్టులు పెట్టి చట్టాన్ని తామే చేతుల్లోకి తీసుకోవడంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది. ఇపుడు కూడా ఒకవైపు మావోయిస్టులు శాంతి మంత్రం జపిస్తూనే, మరోపక్క మం దుపాతరలతో పోలీసులను మట్టుపెట్టడం వంటి ఘటనలు విమర్శలకు తావివ్వడమే కాకుండా, వారి చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తుంది. ఇలాంటి చర్యలు తిరిగి ప్రతిపాదిత చర్చల విఫలానికి దారితీసే ప్రమాదం ఉన్నది.ప్రస్తుతం మావోయిస్టులే చర్చలకు పిలవాలని కోరుతున్నారు. ఒప్పందం కుదుర్చుకోవడానికి సిద్ధమంటున్నారు. కాబట్టి భారత ప్రభుత్వం ఆలోచించాలి. అవసరమైతే ఒక మెట్టు దిగిరావాలి. ఎందుకంటే మావోయిస్టులు కూడా ఈ దేశ బిడ్డలే. ఇదేమీ ఇండియా-పాకిస్థాన్, రష్యా- ఉక్రెయిన్, ఇజ్రాయిల్-పాలస్తీనా దేశాల మధ్య యుద్ధం కాదు. కాబట్టి ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలి. నక్సలైట్లను చర్చలకు ఆహ్వానించాలి. వారికి మాట్లాడే అవకాశం ఇవ్వాలి. మనుషులను చంపుకొంటూపోతే యుద్ధం ముగియదని గ్రహించాలి. చంపితే మనుషులే చస్తారు తప్ప, భావజాలం చావదని తెలుసుకోవాలి. మేధావులు, ఉద్యమకారులు, ప్రొఫెసర్లు, రిటైర్డ్ అధికారులు, ప్రతిపక్ష పార్టీల సలహాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. నక్సలైట్లకు ఉన్న అనుమానాలు, అవసరాలు, వారి భావాలు, బాధలను కూడా అర్థం చేసుకోవాలి. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. అడవుల్లో ఉన్న అరుదైన, విలువైన సహజ వనరుల దోపిడీ కోసం నక్సలైట్ల ఏరివేత మొదలెట్టారని, వారితో పాటు అమాయక ఆదివాసీల ను కూడా నిర్దాక్షిణ్యంగా చంపుతున్నారని, మహిళలపై లైంగికదాడులు చేస్తున్నారనే వాదనలకు జవాబివ్వాల్సిన బాధ్యత అధికారులు, ప్రభుత్వంపై ఉన్నది.మావోయిస్టులు కూడా ఆయుధాలన్నీ ఒకచోట పెట్టి లేదా మూడో పక్షానికి అప్పగించి చర్చలకు హాజరై సంపూర్ణ, శాశ్వత పరిష్కారం చూపే మార్గాలను ఆలోచించాలి. తిరిగి ఆయుధాలు ముట్టుకోబోమని హామీ ఇవ్వాలి. అవసరమైతే ప్రజాస్వామ్యబద్ధంగా పేదల పక్షాన నిలబడి కొట్లాడే హక్కు రాజ్యాంగం ప్రకారం ఉందని గుర్తుచేసుకోవాలి. భారత రాజ్యాంగం ఆయుధాలు చేతబట్టడాన్ని ఒప్పుకోదని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని గ్రహించాలి. నేపాల్‌లో జరిగిన విధంగా ఒప్పందం కుదుర్చుకోవాలి. ఇందుకు కేంద్రమే పెద్దన్న పాత్ర పోషించాలి. దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం పనిచేస్తామని ప్రభుత్వమే హామీ ఇవ్వాలి. మూలాల్లోకి వెళ్లి వినూత్నమైన పరిష్కార మార్గాలను అన్వేషించాలి. లొంగిపోయినవారికి హోంగార్డులుగా, విలేజ్ వలంటీర్లుగా కోఆర్డినేషన్ కమిటీలు ఏర్పాటుచేసి సమాజ మార్పు కోసం వారి సేవల ను వినియోగించుకుంటామని హామీ ఇవ్వాలి. భూమి, ఆర్థిక సాయం కూడా అందించాలి. గతంతో పోల్చి చూస్తే ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాల్లో రోడ్డు సౌకర్యాలు మెరుగయ్యాయి. ఇంటర్‌నెట్ వాడకం పెరిగింది. వంతెనల నిర్మాణాలు జరిగాయి. కాబట్టి మావోలు కూడా ఆలోచించి సరెండరవ్వాలి. వివక్ష, దోపిడీ, అన్యాయానికి వ్యతిరేకంగా నిరాయుధులుగా రాజ్యాంగబద్ధంగా సమాజ మార్పు కోసం కృషిచేస్తామని మాటివ్వాలి.

దోపిడీ, దౌర్జన్యం, వివక్ష, అణచివేత, అన్యాయం లేని విధంగా, దేశం సర్వతోముఖాభివృద్ధి చెందేలా కేంద్రం పాలించాలి. ఎందుకంటే దోపిడీ, అసమానతలు ఉన్నంతకాలం ప్రజలు ఆత్మగౌరవంతో బతుకలే రు. కాబట్టి తిరిగి మిలిటెంట్ పోరాటాలకు దారితీసే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ తదితర బీజేపీ నాయకులు బాధ్యతారహితమైన ప్రకటనలు చేస్తూ.. మానవీయ, రాజ్యాంగ విలువలు లేకుండా మాట్లాడ టం మానుకోవాలి. శత్రువునైనా సరే చంపడం ద్వారా మార్చాలనుకోవడం సరికాదు. ప్రతి వ్యక్తి అభిప్రాయాన్ని గౌరవించాలి, చర్చించాలి, వాదోపవాదాలతో వారి మార్గం సరైంది కాదని నిరూపించాలి.2026 మార్చి 31లోపు నక్సలిజాన్ని అంతం చేస్తామని కేంద్రం చెప్తున్నది. అంతమంటే మనుషులను చంపడం కాదు, భావజాలంపై చర్చ జరగాలి. మనుషులే చనిపోతారు, భావజాలం చావదు, ఇది తాత్కాలిక పరిష్కారం మాత్రమే. ఏ సమస్యనైనా పరిష్కరించాలంటే, దాని మూలాల్లోకి వెళ్లాలి. అప్పుడే శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ముందు ఈ దేశ సమస్యలపై, సామాజిక అసమానతలపై, వివక్షపై లోతైన విశ్లేషణ జరగాలి. ప్రజలంతా సమానమేనన్న భావన ప్రజలందరికీ కలగాలి. అందుకు ఒక తేదీ పెట్టుకొని అంతం చేస్తామంటే కుదరదని గ్రహించాలి. ప్రజాస్వామ్య దేశం ఎప్పుడూ తన సొంత బిడ్డలను చంపుకోదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అఫ్తాబ్ ఆలం చెప్పిన విషయాన్ని ప్రభుత్వం అర్థం చేసుకొని, ఆచరించాలి. సీనియర్ అధికారులు, మేధావులు, జర్నలిస్టులు చొరవ తీసుకోవాలి. అందరూ ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తూ దేశాభివృద్ధికి కృషి చేసి, నెత్తుటి మరకలు లేని దేశంగా కాపాడుకోవాలి. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులపై భారత సైన్యం దాడులు జరుపుతున్న సమయంలోనే, మరోవైపు పాక్ అధికారులతో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ చర్చలు జరిపారని తెలిసిందే. చివరికి భారీ నష్టం జరగకుండా ఇరు దేశా లు కాల్పుల విరమణ ప్రకటించాయి. రెండు దేశాల రక్షణ, పౌరుల భద్రత దృష్ట్యా చర్చలు జరిపి ఒప్పందం కుదుర్చుకోవడం శుభపరిణామం. అయితే మన శత్రుదేశంతోనే చర్చలు జరిపి ఒప్పందం చేసుకోగా లేనిది, మన దేశంలో అంతర్గతంగా జరుగుతున్న యుద్ధాన్ని ఆపడానికి చర్చలు జరిపితే కేంద్ర ప్రభుత్వానికి జరిగే నష్టం ఏమిటి? దేశ సరిహద్దులో మరణించినా, కర్రెగుట్టలో మరణించినా అందరూ మన దేశ పౌరులే కదా! కర్రెగుట్టలో చర్చలకు తావివ్వకుండా చంపుకొంటూ, పక్క దేశంతో ఒప్పందం కుదుర్చుకోవడం చూస్తే, మన దేశ ప్రజల పట్ల మన ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతున్నది. శాంతి చర్చలు, ఒప్పందం వల్ల రెండు దేశాల మధ్య యుద్ధాన్నే ఆపగలిగి నప్పుడు అవే ఒప్పందాలు, శాంతి చర్చలు జరిపి మన దేశంలో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌ను ఆపలేమా? ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని వీడి ప్రజల ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి. దేశంలోని అన్ని పార్టీల నాయకులతో చర్చించి ప్రధాని, కేంద్ర హోంశాఖ దీనిపై నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను కూడా సేకరించి మెజారిటీ ప్రజల అభిప్రాయాన్ని అమలు చేయాలి. తద్వారా దండకారణ్యంలో శాశ్వతంగా శాంతిని నెలకొల్పాలి.

# మెడికల్ కాలేజీలకు రేటింగ్



హైదరబాద్,: దేశంలోని మెడికల్ కాలేజీల ర్యాంకింగ్స్ కోసం ఇప్పటివరకు ప్రత్యేకంగా ఒక వ్యవస్థ అంటూ లేదు. కేంద్ర మానవవనరుల శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ర్యాం కింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) చేసే సర్వేనే ఇన్నాళ్లు దేశంలోని అన్ని విద్యాసంస్థలకు ప్రామాణిక రేటింగ్, ర్యాంకింగ్‌గా ఉంటూ వస్తోంది.అయితే ఇటీవల ఈ ర్యాంకింగ్ విధానంపైనా పలువురు పెదవివిరుస్తున్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాం కింగ్స్ అంత సమగ్రంగా ఉండటం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. పలు ప్రైవేట్ కాలేజీలు ఈ ర్యాంకింగ్ విధానంపై సర్వే చేసే ప్రొఫెసర్లను మేనేజ్ చేస్తూ స్థాయి లేకపోయినా అత్యుత్తమ ర్యాంకింగ్స్ ఉన్నట్లుగా చూయించుకుంటున్నాయనే ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.ఏపీలో ఓ ప్రముఖ ప్రైవేటు ఇంజినీరింగ్ యూనివర్సిటీ ఇదే పంథా అనుసరిస్తూ ర్యాంకింగ్స్ నిర్ధారించేందుకు వచ్చే ప్రొఫెసర్లకు లంచాలు ఇస్తూ సీబీఐకి దొరికిపోయిన ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఎన్ఐఆర్ఎఫ్ ప్రైవేటు మెడికల్ కాలేజీలకు తప్పనిసరి కాదు..ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో తప్పనిసరి అయినా ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఇందులో పాల్గొనాలనే నిబంధన లేదు. అందుకే ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఈ ర్యాంకింగ్ సిస్టంకు దూరంగా కూడా ఉంటున్నాయి. రాష్ట్రం నుంచి ఈ ర్యాంకింగ్ వ్యవస్థలోకి కేవలం 3 ప్రైవేటు మెడికల్ కాలేజీలు మాత్రమే పాల్గొనగా అందులో ఒక్క కాలే జీ కూడా టాప్ 100ర్యాంకింగ్స్‌లో లేదు.ఉస్మానియా మెడికల్ కాలేజీ మాత్రమే దేశంలో 48వ ర్యాంకులో నిలిచి సత్తాచాటింది. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెడికల్ కాలేజీలకు సరిపోయే విధంగా లేవని నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) భావి స్తోంది. దీనికి తోడు కచ్చితంగా ప్రతీ మెడికల్ కాలేజీ కూడా తమ కాలేజీ ర్యాంకింగ్ విధానాన్ని అందరికీ తెలిపేందుకు ఈ సర్వేలో పాల్గొనాలనే నిబంధన ప్రవేశపెట్టడం ద్వారా మెరుగైన వైద్యవిద్యకు అవకా శం ఏర్పడుతుంది.థర్డ్ పార్టీ సర్వే వల్ల డొల్ల కాలేజీలను గురించి విద్యార్థులు తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది. వైద్యవి ద్యను మరింత బలోపేతం చేసేందుకు, వైద్య విద్యార్థులు తమ ర్యాంకును బట్టి మరింత మెరుగైన కాలేజీని ఎంపిక చేసుకునేందుకుగాను అత్యుత్తమ ర్యాంకింగ్, రేటింగ్ ఇచ్చేందుకు గాను థర్డ్ పార్టీ విధానాన్ని అత్యంత కచ్చితత్వంతో అమలులోకి తీసుకొచ్చేందుకు ఎన్ఎంసీ నిర్ణయించింది.ఇందుకుగాను 11 ప్రమాణాలు, 78 నిబంధనలతో ర్యాంకింగ్ సిస్టం అభివృద్ధి చేసేం దుకు సిద్ధమైంది. దీనికి సంబంధించిన గుర్తింపు, ర్యాంకింగ్, రేటింగ్స్ కోసం విధివిధానాలపై ప్రజాభిప్రాయాన్ని సైతం ఎన్ఎంసీ కోరుతోంది. ఎన్ఎంసీ, కర్రికులం అమలు, క్లినికల్ ఎక్స్‌పోజర్, క్లినికల్ ఫెసిలిటీస్, ఇంటర్న్‌షిప్, సౌకర్యాలు, మానవవనరులు, నీట్ యూజీ, పీజీ ఎంట్రన్స్‌లో విద్యార్థుల ర్యాంకింగ్స్, తదితర అంశాలను థర్డ్ పార్టీ బృందం సర్వే చేసి నిర్ధారించుకుంటుంది. సామర్థ్య ఆధారిత పాఠ్యాంశాల అమలును పరిశీలించి కళాశాలల్లో థియరీ, ప్రాక్టికల్ అనుభవాలను ఎలా సమన్వయం చేస్తున్నారో కూడా అంచనా వేస్తారు.ప్రీ క్లినికల్, పారా క్లినికల్, క్లినికల్ సబ్జెక్టుల మధ్య సమన్వయం ఎలా ఉందో కూడా ఈ థర్డ్ పార్టీ సర్వేలో తేలుతుంది. కళాశాలల్లో పనిచేస్తున్న ఫ్యాకల్టీ రివైజ్డ్ బేసిక్ వర్క్‌షాప్ (ఆర్‌బీసీడబ్ల్యూ)లాంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారో లేదో కూడా ఈ బృందం పరిశీలిస్తుంది. జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఎన్ని ఒప్పందాలు చేసుకు న్నారనే అంశాలకు వెయిటేజీ ఉంటుంది.ఓపీ హాజరు, మైనర్ సర్జరీలు, ల్యాబ్ టెస్టులు, రోజువారీ రోగుల రాక, ఎమర్జెన్సీ వైద్యసేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలు, టీచింగ్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక పరికరాలు, తగినంత టీచింగ్ ఫ్యాకల్టీ, సిబ్బంది సేవలు ఉన్నాయో లేవో కూడా పరిగణలోకి తీసుకుంటారు. ఈ ముసాయిదాపై సలహాలు, సూచనలు, అభిప్రాయా లను 21రోజుల్లోగా ఆన్‌లైన్ ద్వారా పంపించాలని ఎన్ఎంసీ కోరుతోంది.మెడికల్ అసె స్‌మెంట్ బోర్డు (ఎంఏఆర్‌బీ), క్వాలిటీ కౌన్సి ల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ) మధ్య ఇప్పటికే థర్డ్ పార్టీ రేటింగ్స్ వ్యవస్థ కోసం ఓ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో 11 విభిన్న ప్ర మాణాలు, 92 నిబంధనలపై సర్వే నిర్వహించనున్నారు.వైద్య విద్య ప్రమాణాలు మరింతగా పెంచాలని ఎన్ఎంసీ కో రుకుంటోంది. సరైన రేటింగ్స్ ఉండే కాలేజీలను విద్యార్థులు ఎంచుకునేందుకు అవకాశం లభిస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు.

## చేతి పంపు వేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు జి ఎం కు కృతజ్ఞతలు



కమాన్ పూర్ మే 16: రామగిరి మండలంలోని ముస్త్యాల గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజులు చేతిపంపు కావాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే ఆయన ఆర్జీ వన్ జీఎం లలిత్ కుమార్ దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే ఆయన బోర్ డీలర్ పంపి గ్రామంలో చేసి పంపు వేయించారు. ప్రజల అవస్థలు దృష్టిలో పెట్టుకొని బోర్వెల్ వేయడం జరిగిందని లావణ్య నాగరాజు తెలిపారు. దీనికి సహకరించిన ఆర్జీ వన్ జీఎం లలిత్ కుమార్ సివిల్ డిపార్ట్మెంట్ వరప్రసాద్ , వసంత్ కుమార్, రవి కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా బోర్ వేయించిన మంత్రికి సుందిళ్ల కృష్ణ జక్కుల యాదగిరి విజేందర్రెడ్డి పోతరాజు శ్రవణులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నగల కోసం దహన సంస్కారాలను అడ్డుకున్న కొడుకు.. తల్లి చితిపై పడుకొని నిరసన



జైపూర్: వెండి నగల కోసం తల్లి దహన సంస్కారాలను అడ్డుకున్నాడో కొడుకు. అంత్యక్రియలు నిర్వహించకుండా తల్లి చితిపై పడుకొని నిరసన తెలిపాడు. ఈ ఘటన రాజస్థాన్ జైపూర్‌లో చోటు చేసుకుంది. జైపూర్ గ్రామీణ ప్రాంతంలోని విరాట్‌నగర్‌లో నివాసం ఉండే 80 ఏళ్ల ఛీటర్ రీగర్ మే 3వ తేదీన ప్రాణాలు కోల్పోయింది. ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చనిపోయే వరకూ ఆమె తన పెద్ద కుమారుడు గిర్ధారి లాల్ వద్దే నివసించారు. ఇక అంత్యక్రియల కోసం ఆమె మృతదేహాన్ని బంధువులు, కుటుంబ సభ్యులు శ్మశానవాటికకు తీసుకెళ్లారు. అంత్యక్రియలకు ఏర్పాట్లు జరుగుతుండగా.. అక్కడ కుమారుల మధ్య వివాదం చెలరేగింది. చితికి నిప్పుపెట్టే ముందు ఆమె ఒంటిపై ఉన్న వెండి గాజులు ఇతర ఆభరణాలను కుటుంబ పెద్దలు గిర్ధారి లాల్‌కు అప్పగించారు. దీంతో చిన్నకుమారుడు ఓం ప్రకాష్ ఇందుకు అభ్యంతరం చెప్పాడు. వెండి గాజులు తనకు ఇవ్వాలని పట్టుబట్టాడు. ఇవ్వకపోతే దహన సంస్కారాలను జరగనివ్వనని హెచ్చరించాడు. అంతటితో ఆగకుండా తల్లి చితిపై పడుకొని నిరసన తెలిపాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు అతడికి ఎంత నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా వినలేదు. గాజులు తనకు ఇవ్వకుం టే.. తనను తాను దహనం చేసుకుంటానని బెదిరించాడు. ఎలాగోలా స్థానికులు అతన్ని బలవంతంగా చితి నుంచి బయటకు లాగారు. అతను తన తల్లి చితిపక్కనే కూర్చుని తన నిరసనను కొనసాగించాడు. ఇక చేసేదేమీ లేక ఆ ఆభరణాలను అతడికి అప్పగించడంతో దహన సంస్కారాలకు అంగీకరించాడు. ఈ గొడవ కారణంగా దాదాపు రెండు గంటలు ఆలస్యంగా అంత్యక్రియలు పూర్తి చేశారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యం



పోషకాహారం అంటే శరీరానికి అవసరమైన పోషకాలను అందించే ఆహార పదార్థాల కలయిక. ఇది జీవనానికి అవసరమైన శక్తి, పెరుగుదల ఆరోగ్యానికి మద్దతును అందిస్తుంది. పోషకాహారం ద్వారా మనం తీసుకునే ఆహారం ద్వారా శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది. ముఖ్యంగా పిల్లల పెరుగుదలకు పోషకాహారం చాలా అవసరం. పోషకాహారం లోపం ఉంటే వివిధ రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. శరీరంలోని అవయవాలు, వ్యవస్థలు సరిగ్గా పనియేయటానికి పోషకాలు అవసరం. మాంసకృత్తులు, పిండిపదార్థాలు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు, నీరు వంటివి ఆరోగ్యానికి బాగా దోహదపడతాయి.

రోజు మొత్తంలో ఎంత బిజీగా ఉన్నా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం కోసం ఎంతోకొంత సమయాన్ని కేటాయించాల్సిందే. ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలి. శరీరానికి తగినంత విశ్రాంతి ఉండాలి. ఒత్తిడి లేని జీవితాన్ని గడపాలి. ఏదీ అతిగా చేయకూడదు. తినకూడదు. తాగకూడదు. మనలో చాలామంది ఆకలి వేసినప్పుడు కడుపు నింపుకోవటానికి ఏది అందుబాటులో ఉంటే అది తినేస్తుంటాం. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండేందుకు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని రకాల ఆహారాలను ప్రతిరోజూ తీసుకోవాలి. అలా చేస్తే ఆరోగ్యంగా ఉంటాం. ఆరోగ్యంగా ఉంటేనే మంచి నిద్ర పడుతుంది. అవసరమైన నిద్ర, సరైన ఆహారం ఇవే ఎక్కువ కాలం జీవించేలా చేస్తాయి. పోషకాహారం ఎందులో ఉందో తెలుసుకోవటం ఉత్తమం. కొన్ని రకాల ఆహారాల్లో ఎక్కువ పోషకాలుంటాయి. మరికొన్నింటిలో తక్కువగా ఉంటాయి. శరీరంలోని అవయవాలు, వ్యవస్థలు సరిగ్గా పనిచేయటానికి పోషకాలు అవసరం. పోషకాహారంలో ఉండే ముఖ్యమైన పోషకాలు అనేక రూపాల్లో దొరుకుతాయి.

అవసరానికి మించి తినొద్దు: శరీరానికి శక్తి నిచ్చే ఆహారాన్ని తీసుకో వటం మేలు. మోతాదుకు మించి తీసుకోకూడదు. అంటే సరిపడా కేలరీలు ఉన్న ఆహారాన్నే తీసుకోవాలి. ఎన్ని కేలరీలు అవసరమనేది తెలుసుకుని తీసుకోవటం మంచిది. ఎందుకంటే బరువు తక్కువగా ఉన్న వారు ఎక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఎక్కువ బరువు ఉన్న వారు తక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ప్రస్తుత జీవన విధానంలో సాధారణ బరువు ఉండే వారికి ప్రతిరోజు 1600 నుంచి 1800 కేలరీలు ఉండే ఆహారం అవసరం అవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అనునిత్యం తాజా పండ్లతోపాటు డ్రైఫ్రూట్స్, పెరుగు పదార్థాలను తీసుకుంటే శరీరానికి ఫైబర్, ప్రొటీన్లతోపాటు మంచి కేలరీలు అందుతాయని సూచిస్తున్నారు.

కేలరీలను అవసరాన్ని బట్టే తీసుకోవాలి: శరీరంలో కేలరీల శాతం ఎక్కువగా ఉంటే వాటిని తగ్గించుకునేలా ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలి. ఇలాంటి వారు పంచదార, స్వీట్లు, ఫ్రైఫుడ్, కూల్‌డ్రింకులు, కేకులు, ఐస్‌క్రీములు, పిజ్జాలు, బర్గర్లు, ఆల్కాహాల్ వంటివి తీసుకోకూడదు. చిన్న పిల్లలకు పాలిచ్చే తల్లులు, గర్భవతులకు పోషకాలు అధికంగా అవసరం. అందువల్ల వారి ఆహారంలో ఎక్కువ కేలరీలు ఉండేలా చూడాలి. వారు పాలు, పండ్లు, డ్రైఫ్రూట్స్ ఎక్కువగా తీసుకోవాలి. మధుమేహం ఉన్న వారికి సరిపడా కేలరీలు ఉన్న ఆహారమే ఇవ్వాలి. టీబీ ఉన్న వారు అత్యధిక కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఎవ్వరికి వారు తాము చేసే పనిని బట్టి కూడా కేలరీల అవసరం మారుతూ ఉంటుంది. ఎక్కువగా పనిచేసే వారు ప్రతిరోజూ 2200 కేలరీల ఆహారాన్ని తీసుకోవచ్చు.

పిండిపదార్థాలు మేలు: ప్రతి ఒక్కరూ తమ శరీరానికి సరిపడా శక్తి కావాలంటే తినే భోజనంలో పిండి పదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు, నీరు సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలి. అతిగా వద్దు. ఏదైనా సరిపడా తీసుకోవటం ఉత్తమం. రోజూ తినే అన్నం, చపాతీలను ఏదో ఒక పప్పుతో కలిపి తీసుకుంటే మంచిది. పిండి పదార్థాలకు ప్రొటీన్‌ను జతచేసినట్లే అవుతుంది.

మాంసాహారమూ మంచిదే: శరీరానికి కావాల్సిన కేలరీలు మాంసాహారంలో అధిక మొత్తంలో ఉంటాయి. వీటిలో ఎక్కువగా ఉండే కొవ్వులు శరీరంలోకి చేరతాయి. ఇలా కొవ్వు శరీరంలోకి పేరుకుపోవటం అంత మంచిదికాదు. అందువల్ల వారానికి ఒకసారో, రెండుసార్లో తినాలి. శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు, ఎ,డి, ఇ విటమిన్లు, కొవ్వులు ఉండే కోడిగుడ్లను ఆహారంలో భాగంగా చేసుకోవటం మేలు. బ్రెడ్ కూడా అదనపు బలం కోసం తోడ్పడుతుంది. ప్రతి బ్రెడ్ స్లైస్‌లో 69 కేలరీలు ఉంటాయి.

డ్రైఫ్రూట్స్ మంచిదే!: ప్రతిరోజూ సాయంత్రం పూట ఏదో ఒక పండును తినటం ఎంతైనా మంచిదే. ఆకలి తీరకపోతే చిప్స్, బిస్కెట్లు, కేకులు, మిర్చీ బజ్జీలు, ఉప్పు కలిపిన పదార్థాలు కొందరు తింటుంటారు. అయితే ఇలాంటి వాటికి బదులుగా బాదంపప్పు, పిస్తాపప్పు, జీడిపప్పు, వాల్‌నట్స్ లాంటివి తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. ఇవే కాకుండా పెరుగుతో చేసిన పదార్థాలు, మజ్జిగ లాంటివి తీసుకుంటే శరీరానికి ప్రొటీన్లు, మంచి కొవ్వులు లభించి అదనపు శక్తిని ఇస్తాయి. యాపిల్ పండుతోపాటు మరికొన్ని వాల్‌నట్స్ వంటివి తీసుకుంటే ఆకలితోపాటు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

సీజనల్ ఫ్రూట్స్‌తో బలం: ఆయా సీజన్లలో వచ్చే తాజాపండ్లు తినడం ఎంతో మేలు. ప్రస్తుతం మామిడి, నేరేడు, పనస వంటి పండ్లు విరివిగా లభిస్తున్నాయి. ప్రతి ఒక్కరూ ఉదయమో, సాయంత్రమో ఏదో ఒక సమయంలో రోజులో ఒకటో రెండో పండ్లు తీసుకోవటం ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తుంది. అవి శరీరానికి శక్తిని అందిస్తాయి. మార్కెట్లో అనేక రకాల పండ్లు అందుబాటులో ఉంటున్నాయి. పండ్లలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. వీటితోపాటు విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు దండిగా లభిస్తాయి. మామిడి, బొప్పాయి, అరటి వంటి లేత పసుపు రంగు ఉండే పండ్లలో విటమిన్ ఎ ఎక్కువగా ఉంటుంది. దీని ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. బత్తాయి,నారింజ వంటి పండ్లతో మంచి ఆరోగ్యం మెరుగుదల అవుతుంది. ఇవి తీసుకుంటే జలుబు చేస్తుందనేది అపోహ మాత్రమే. అది నిజం కాదని వైద్యనిపుణులు స్పష్టం చేస్తున్నారు.

మొలకెత్తే గింజల్లోనూ పోషకాలు: తాజా పండ్లతోపాటుగా మొలకెత్తిన గిరజలు తిన్నా శరీరానికి అదనపు శక్తి చేకూరుతుంది. శాకాహారం తినేవారిలో బీ12 లోపం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల వారు ఉసిరి, క్యారెట్, ఖర్జూరం వంటి డ్రైఫ్రూట్స్‌ను తీసుకుంటే రకరకాల పోషకాలు శరీరానికి లభిస్తాయి.

## జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

### గుండి ఆరోగ్య కేంద్రం సిబ్బంది



రామడుగు: రామడుగు మండలం గుండి గోపాల్ రావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గ్రీష్మన్య ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా హాస్పిటల్ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ గురించి అవగాహన పెంచడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తొలిసారి 2010 మే 16 నుంచి జాతీయ డెంగ్యూ దినోత్సవం ప్రారంభించారని వర్షాకాలంలో డెంగ్యూ కేసులు పెరగడం వల్ల ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రభుత్వం చర్య తీసుకునేలా మే16 డెంగ్యూ దినంగా ప్రతి సంవత్సరం ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. డెంగ్యూ వ్యాధి నివారణకు ఇంటి ఆవరణలో చెత్త వేయకూడదు మంచినీటి ట్యాంకులను వారానికి ఒకసారి శుభ్రపరచాలని ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ గ్రీష్మన్య సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి గ్రీష్మన్య డి శాంత కే భూలక్ష్మి ఏం వరలక్ష్మి సి రాజమణి తుటింగ్ టి సౌమ్య వి జ్యోతి డి రాజయ్య కే శ్రీనివాస్ ఆశ వర్కర్లు డి అనురాధ డి రాజమణి ఎన్ మంజుల కే ధర్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారికి బంగారు కఠి, వరద హస్తాలు విరాళం

తిరుమల : తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారికి శుక్రవారం ఉదయం భారీ బంగారు కానుక విరాళంగా అందింది. కలకత్తాకు చెందిన సంజీవ్ గోయెంకా రూ.3.63కోట్లు విలువైన 5.267 కేజీల బంగారంతో వజ్రాలు, రత్నాలతో పొదిగిన కఠి, వరద హస్తాలను చేయించి స్వామివారికి సమర్పించారు. ఈ మేరకు తిరుమలలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి ఆభరణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, బొక్కసం ఇన్ ఛార్జి గురురాజ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కాంటాక్ట్ లెక్చరర్లు తొలగింపేనా

హైదరాబాద్, మే 16,: తెలంగాణలోని విశ్వవిద్యాలయాలలో కాం ట్రాక్ట్ లెక్చరర్ల కొనసాగింపుపై నిర్ణయం ఆయా విశ్వవిద్యాలయాలకే ప్రభుత్వం వదిలేసింది. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని విద్యాశాఖ పేర్కొంది. అయితే.. ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించాలని లేదా కనీసం టైమ్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తుది నిర్ణయాన్నివిశ్వవిద్యాలయాలకు అప్పగించడం చర్చనీయాంశంగా మారింది. కాంట్రాక్టు లెక్చరర్లను కొనసాగిస్తారా లేదా తొలగిస్తారా అనే అంశం ఇప్పుడు విశ్వవిద్యాలయాల పరిధిలోకి వెళ్లిపోయింది. ఈ విషయంలో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని విద్యాశాఖ సూచించినట్లు సమాచారం. ఈసీ తీసుకునే నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఆమోదం తెలుపుతుందని సంకేతాలు పంపినట్లు తెలుస్తోంది.అయితే.. ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించాలని, లేదా కనీసం టైమ్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తుండటంతో.. ప్రభుత్వం ఈ అంశాన్ని విశ్వవిద్యాలయాలకు వదిలివేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.కాంట్రాక్టు లెక్చరర్లను కొనసాగించడం లేదా వారిని తొలగించి రెగ్యులర్ సిబ్బందిని నియమించడం అనేది పూర్తిగా ప్రభుత్వ విధాన నిర్ణయానికి సంబంధించిన విషయం. అయితే విద్యాశాఖ ఈ విషయంలో విశ్వవిద్యాలయాల నిర్ణయానికి వదిలివేయడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టు లెక్చరర్లు చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. ఇప్పుడు హఠాత్తుగా వారిని తొలగిస్తే ప్రభుత్వంపై రాజకీయ విమర్శలు వచ్చే ప్రమాదం ఉంది.అందుకే ఈ విషయంపై విధానపరమైన నిర్ణయం ప్రభుత్వం తీసుకోవాల్సి ఉంటుంది. కానీ విద్యాశాఖ మాత్రం కాంట్రాక్టు లెక్చరర్ల అంశంపై ఈసీలో చర్చించి ప్రతిపాదనలు పంపాలని విశ్వవిద్యాలయాలకు సూచించింది. దీనివల్ల ప్రభుత్వానికి ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే విశ్వవిద్యాలయాలు కాంట్రాక్టు లెక్చరర్లను కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నా.. సమస్య పరిష్కారం కాదని, ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని కాంట్రాక్టు లెక్చరర్లు చెబుతున్నారు విద్యాశాఖలో అవగాహన లేని కొందరు అధికారుల కారణంగా అనవసర సమస్యలు వస్తున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే ముందు.. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయివిశ్వవిద్యాలయాల్లో దాదాపు 1500 మంది కాంట్రాక్టు.. అవుట్ సోర్సింగ్ టీచింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. అయితే అధికారులు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లకుండా.. ఖాళీలన్నింటినీ భర్తీ చేయవచ్చని వివరించినట్లు తెలుస్తోంది. దీనితో ఆయన వెంటనే ఖాళీల భర్తీకి ఆమోదం తెలిపారు. ఆ తరువాతే కాంట్రాక్టు లెక్చరర్లు తమను క్రమబద్ధీకరించాలని.. లేకపోతే టైమ్ స్కేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలకు దిగారు.

## రైతు సమస్యలను గాలికి వదిలి సంబరాల్లో రాష్ట్ర మంత్రులు

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సురేష్ రెడ్డి



పెద్దపల్లి ప్రతినిధి : అకాలవర్షాలతో పంటలు నష్టపోయి అల్లాడుతున్న అన్నదాతను ఆదుకోవాల్సిన కాంగ్రెస్ పార్టీ, ప్రజాప్రతినిధు లు, అధికార యంత్రాంగం సంబరాల్లో మునిగి తెలుతున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలోని నిమ్మనపల్లి గ్రామంలో రైతులపట్ల కాంగ్రెస్ నేత వ్యవహరించిన తీరును ఖండించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల నిర్లక్ష్య వైఖరి, అసమర్థత కారణంగా అన్నదాతలు మళ్ళీ రోడ్లపైకి వచ్చారని ఆవేదన చెందారు. కొనుగోలు సెంటర్లలో దాన్యం నింపే సంచుల కొరత, టార్పాలిన్ కవర్ల కొరత, హమాలీల కొరత, తూకం యంత్రాల కొరత తదితర సమస్యలు జిల్లా కలెక్టరు పనితీరుకు అద్దం పడుతున్నాయని ఘాటుగా విమర్శించారు. మరోవైపు రైసుమిల్లర్లు సన్నవడ్ల కొనుగోలుపై వివక్ష చూపుతున్నారని, క్వింటాళుకు రూ.20 మేర కట్టింగ్ చేయడాన్ని తప్పుపట్టారు. మరోవైపు గ్రేడింగ్ పేరుతో అదనంగా డబ్బులు వసూలుచేయడం పట్ల సురేష్ రెడ్డి తీవ్ర అభ్యంతరం తెలిపారు.ఒకే సెంటరు..రెండుసార్లు ప్రారంభం.. రైతుల సమస్యలపై గళమెత్తాల్సిన స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు సెటిల్ మెంట్లకే పరిమితమయ్యారని సురేష్ రెడ్డి ఆరోపించారు. టీ హోటల్లు, పాన్ డబ్బాలు, గట్ల పంచాయతీలతో కాలం వెళ్ళదీస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఒకే కొనుగోలు సెంటరును రెండుసార్లు ప్రారంభించి కొత్త చరిత్రను సృష్టించి అభాసుపాలయ్యాడని సురేష్ రెడ్డి సెటైర్లు వేశారు. పట్టణం అభివృద్ధి పనులు, బైపాస్ రోడ్డు నిర్మాణ పనుల జాడే లేదన్నారు. అందాలపోటీలపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన జిల్లా కలెక్టరు స్పందించి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల తో సమీక్ష చేపట్టి, కొనుగోలు సెంటర్లలో ఉన్న దాన్యాన్ని తూకం వేసి నగదును రైతుల ఖాతాల్లోకి జమచేయాలని సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పనితీరుని, పెద్దపల్లి ఎమ్మెల్యే పనితీరుని, జిల్లా అధికారుల పనితీరుని ప్రజలు గమనిస్తున్నారన్న ఆయన సమయం వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెబుతారని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కట్కూరి సత్యనారాయణ రెడ్డి, గాజె భాస్కర్ రెడ్డి, కొల్లూరి కుమార్, రేండ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో అక్రమ మట్టి తవ్వకాలు

**రైతుల అర్ధనగ్న నిరసన**

**మట్టి మాఫియాను అడ్డుకుంటాం : ఎఫ్.కె.పాలెం రైతులు**

పిఠాపురం : కాకినాడ జిల్లా పిఠాపురం మండలంలోని ఎఫ్ కె పాలెం గ్రామంలో పాపిడి దొడ్డి చెరువులో కొందరు ఇటుక బట్టీల వ్యాపారులు అక్రమంగా మట్టిని తరలించకపోయేందుకు ఇప్పటికే సిద్ధపడ్డారని, యంత్రాలను అడ్డుకొని అక్రమ తవ్వకాలను నిలుపుదల చేయించామని స్థానిక రైతులు తెలిపారు. అయినా బట్టి వ్యాపారులు తమ ప్రయత్నాలను నిలుపుదల చేయకపోవడంతో శుక్రవారం పాపిడిదొడ్డి చెరువు వద్ద రైతుల, గ్రామస్తుల్ను వినూత్న రీతిలో ఆందోళన చేపట్టారు. అర్ధనగ్నంగా తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు జవ్వాది కృష్ణ మాధవరావు, ముమ్మిడి వెంకన్న బాబు, మలిరెడ్డి పల్లపురాజు, రెడ్డి సత్యనారాయణ, జీను స్వామి, ఎఫ్.కె. పాలెం కందరాడ గ్రామాల సర్పంచులు ముమ్మిడి శేఖర్, సైతన ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ తమ వ్యాపార స్వలాభాల కోసం కొందరు ఇటుకుల బట్టి వ్యాపారులు గ్రామంలోని చెరువులో ఉన్న మట్టిని అక్రమంగా తరలించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఒక రైతు పేరుతో అనుమతి తీసుకుని పెద్ద ఎత్తున మట్టిని తరలించేందుకు రెడీ అయ్యారన్నారు. గ్రామానికి చెందిన సుమారు 300 మంది రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చెరువు పెద్ద పెద్ద గోతులతో ఉండగా సాగునీరు సక్రమంగా అందడం లేదన్నారు. మళ్ళీ గనుక చెరువులో మట్టి తవ్వకాలు జరిగితే ఏటా రైతులు భారీగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు తమ సమస్యను గుర్తించి చెరువులో మట్టి తవ్వకాలను తక్షణమే నిలుపుదల చేయాలని ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేశారు. ఒక మహిళా రైతు పేరుతో అనుమతి తీసుకుని ఆ రైతుకు సంబంధం లేకుండా మట్టి మాఫియా వారు తమ బట్టీలకు మట్టిని తరలించుకొనేందుకు అధికారులను సైతం తమ వైపునకు తిప్పుకున్నారని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. రైతుల సమస్యలను కాదని మట్టిని గనుక తరలిస్తే యంత్రాలను అడ్డుకుని తీరతామని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడి చక్రరావు, వెన్నా అర్జునరావు, కర్రిపోతుల నల్లయ్య, కృష్ణ, మత్య దొంగబ్బాయి, మత్య చిన్నోడు, సామిదాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన బోధనకు పటిష్ట కార్యాచరణ

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



,పెద్దపల్లి ప్రతినిధి:ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలురు, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయుల కు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తిలో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించింద ని అన్నారు. మన దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామ ని అన్నారు. చదువుకునేందు కు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని, సమాజం లో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులకు మే 13 నుంచి 31 వరకు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాల పై గణిత , సోషల్ మండల రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీ లకు శిక్షణ అందిస్తున్న ట్లు తెలిపారు. ఉపాధ్యాయు లంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని, లివేసవి శిక్షణలో నేర్చుకున్న అంశాల ను బోధనలో ఉపాధ్యాయులు అమలు చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీలో కుర్చీలాట



హైదరాబాద్, మే 16,: భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ చీలిక ముంగిట నిలిచిందా? ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు.. తన వారసుడి ప్రకటనకు ముహూర్తం పెట్టేసి రాజకీయ విరమణ లేదా రాజకీయ సన్యాసానికి రంగం సిద్ధం చేసేసుకున్నారా? అంటే బీఆర్ఎస్ లో గత కొన్ని రోజులుగా వరుసగా చోటు చేసుకుంటున్న పరిణామాలను గమనిస్తే ఔనన్న సమాధానమే వస్తున్నది. గత కొంత కాలంగా ఒక పద్ధతి ప్రకారం పార్టీలో హరీష్ రావు ప్రాధాన్యత తగ్గుతూ లేదా తగ్గిస్తూ వస్తున్న తీరు, అలాగే ఇటీవలి కాలంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, పార్టీ అధినేత కుమార్తె కల్వకుంట్ల కవిత పార్టీ లైన్ కు భిన్నంగా చేస్తున్న వ్యాఖ్యలు గమనిస్తే.. పార్టీ పగ్గాల విషయంలో బీఆర్ఎస్ లో మూడు కుర్చీలాట జోరుగా సాగుతున్నదని పరిశీలకులు అంటున్నారు. 2023 ఎన్నికలలో బిఆర్ఎస్ పరాజయం తరువాత నుంచీ ఆ పార్టీ అధినేత కేసీఆర్ పొలిటికల్ గా ఏమంత యాక్టివ్ గా లేరు. ఇంత కాలం ఆయన రాజకీయాల నుంచి తాత్కాలిక విరామం మాత్రమే తీసుకున్నారని అంతా భావిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడిప్పుడే పార్టీ వర్గాలలో కూడా ఆయన తీసుకున్నది తాత్కాలిక విరామం కాదనీ,రాజకీయ విరమణే నన్న అభిప్రాయం వ్యక్తం అవుతున్నది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు పూర్తిగా పగ్గాలు అప్పగించే యడమే తరువాయి అన్న వార్తలు కూడా గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అందుకు అనుగుణంగా కేసీఆర్ నెమ్మదిగా పావులు కదుపుతున్నారని అంటున్నారు. అందులో భాగంగానే ఇటీవల వరం గల్ వేదికగా జరిగిన పార్టీ పాతికేళ్ల సభలో హరీష్ రావు ప్రస్తావన, ప్రాముఖ్యత ఇసుమంతైనా లేకుండా అంతా కేటీఆరే అన్నట్లుగా నిర్వహించారంటున్నారు. అదే సమయంలో విషయాన్ని గుర్తించిన హరీష్ రావు తన దారి తాను చూసుకునేందుకు నిర్ణయించుకున్నారన్న వార్తలూ జోరుగా వినిపించాయి. అదే సమయంలో కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత కూడా తన సంగతేంటంటూ గొంతెత్తుతున్న పరిస్థితి కనిపిస్తోంది. తాజాగా ఆమె రామానుజపురంలో నాంచారమ్మ జాతర లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోది చెప్పే నాంచారమ్మలు కవిత భవిష్యత్‌లో తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. వారి మాటలను చిరునగవుతో విన్న కవిత జై తెలంగాణ అంటూ నినదించారు. ఈ సంఘటన యథాలాపంగా జరిగింది కాదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. కొద్ది రోజుల కిందట ఆమె సామాజిక తెలంగాణ సాధన ఇంకా మిగిలే ఉందంటూ చేసిన వ్యాఖ్యకు దీనిని జోడించి సొంత సోదరుడు కేటీఆర్ కు పార్టీ పగ్గాలు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నారంటున్నారు. అది పక్కన పెడితే.. సందర్భంతో సంబంధం లేకుండా తాను కేసీఆర్ ఎవరికి పగ్గాలు అప్పగించినా స్వాగతిస్తానంటూ హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను కూడా ఆయనలోని అసంతృప్తికి,అసహనానికీ తార్కానంగా చెబుతున్నారు. అదే సమయంలో హరీష్ పార్టీ తదుపరి అధ్యక్షుడి విషయం లేవనెత్తడాన్ని కేసీఆర్ పొలిటికల్ రిటైర్మెంట్ కు రెడీ అయిపోయారన్న సంకేతాన్ని ఇవ్వడమేనని చెబుతున్నారు.పార్టీ శాసనసభా పక్ష నేతగా కేటీఆర్ అంగీకరించని పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు.. ఇప్పుడు ఏకంగా పార్టీ అధ్యక్ష పగ్గాలనే అప్పగిస్తానని కేసీఆర్ అంటే అంగీక రిస్తారా అన్న అనుమానాలూ సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.పార్టీ అధినేతగా కేసీఆర్ ఉన్నంత వరకూ ఆయన అభిప్రాయాన్ని కాదని ఎవరూ అనరు కానీ,ఒక సారి ఆయన ఆ స్థానం నుంచి తప్పుకుంటే మాత్రం కేసీఆర్ మాట ఇక పార్టీలోఎంత మాత్రం శిలాశాసనం అన్న పరిస్థితి ఉండదని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే పరిశీలకులు బీఆర్ఎస్ చీలిక అంచున ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఎంజీఎం రేడియాలజీ విభాగంలో పాము కలకలం



వరంగల్ చౌరస్తా : ఎంజీఎం హాస్పిటల్‌లో పాము కలకలం సృష్టించింది. శుక్రవారం ఉదయం రేడియాలజీ విభాగం(రూమ్ నంబర్ 92) లో పాము ప్రత్యక్షం కావడంతో రోగులు, సిబ్బంది ఒక్కసారిగా అవాక్కయి పరుగులు తీశారు. ఓపీ సేవలు కొనసాగే సమయం కావడంతో రేడియాలజీ విభాగంలో రద్దీ ఎక్కువగానే ఉంటుంది. ఇదే సమయంలోనే పాము కనిపించడంతో కొంత సేపటి వరకు రోగులు, సిబ్బంది లోపలికి వెళ్లేందుకు భయపడ్డారు. సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది పాముని గుర్తించి పట్టుకొని, అనంతరం నిర్జన ప్రదేశానికి తరలించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఎంజీఎం హాస్పిటల్ ఆవరణ పూర్తిగా పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో పాములకు ఆవాసంగా మారడంతో ఇలాంటి ఘటనలు సర్వసాధారణంగా మారాయని, గతంలో వరుస రెండు దినాల్లో రెండు పాములు వార్డుల్లో కనిపించడం వ్యవస్థ పనితీరును చూపిస్తుందని, అధికారులు స్పందించి శానిటేషన్ వ్యవస్థను మెరుగుపరచినట్లయితే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని రోగులు, సిబ్బంది భావిస్తున్నారు.

## సంకష్టహర చతుర్థి పూజలందుకున్న

# మహాగణపతి

### -అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు



మంథని ప్రతినిధి,మే 16 : సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ మహాగణపతి దేవాలయం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత సంకటహర చతుర్థి వస్తుంది. సంకష్ట చతుర్థి నాడు వ్రతం ఆచరించడం వల్ల జాతకంలో కుజ దోష సమస్యలు తొలగిపోతాయి. అంతేకాకుండా చేసే పనులలో సంకటాలు తొలగి విజయాలు చేకూరుతాయని శాస్త్రవచనం. ఈరోజు సంకష్టి ఉపవాసాలు ఉండేవారు మహా గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేస్తూ ఉంటారు. అలాగే ప్రతినిత్యం ఎందరో భక్తులు ఆలయంలో గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ప్రతి మంగళవారం భక్తులు విగ్నేశ్వరుని పూజిస్తుంటారు. ముఖ్యంగా సంకటహర చతుర్థి రోజున మంథని పట్టణ ప్రజలే కాకుండాచుట్టుపక్కల గ్రామాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. సంకటహర చతుర్థి దీక్ష పట్టిన భక్తులు రాత్రి చంద్రోదయం అనంతరం మాత్రమే ఉపవాస దీక్షను విరమిస్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పల్లి రాము ఆలయానికి వచ్చిన భక్తులకు సంకల్పాలు, అర్చనలు, అభిషేకాలు చేయించారు. ఆలయం లోని స్వామి వారిని అలంకరిస్తూ భక్తుల సౌకర్యార్థం అర్చకులు పల్లి సంజీవ్, పల్లి రాము సోదరులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఈపి ఆపరేటర్ల పదోన్నతుల లేఖలు అందజేయాలి, ఇతర గ్రేడ్ ల ఖాళీలు భర్తీ కి చర్యలు చేపట్టాలి .ఎస్. డి. నాజర్ పాషా.

### ఏరియా ఈ పి ఆపరేటర్ల ఆధ్వర్యంలో ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ కి వినతి



మణుగూరు మే 16: ఈపి ఆపరేటర్ల పదోన్నతుల లేఖలు అందజేయాలనీ ఇతర గ్రేడ్ ల ఖాళీలు వెంటనే భర్తీ చేయాలనీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నాడు మణుగూరు ఏరియా ఈ పి ఆపరేటర్ల ఆధ్వర్యంలో ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈ పీ ఆపరేటర్స్ మణుగూరు ఏరియా సమన్వయకర్త ఎస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మణుగూరు కొత్తగూడెం సత్తుపల్లి ఇల్లందు ఓసి గనులలో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్ల ప్రమోషన్స్ స్పెషల్ గ్రేడ్ ,ఏ గ్రేడ్, బి గ్రేడ్ ఖాళీల భర్తీ కోసం మార్చి రెండు నుంచి ఐదు వరకు నాలుగు రోజులపాటు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మణుగూరులో అర్హత పరీక్షల నిర్వహించి పరీక్ష ఫలితాలు వెల్లడించారనీ ఇందుకు ఏరియా యాజమాన్యానికి ఆపరేటర్ తరపున ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా సకాలంలో పదోన్నతుల లేఖలు అందజేస్తే ఆపరేటర్లు చాలా సంతోషిస్తారనీ అలాగే రెండు సంవత్సరాలు “డి” గ్రేడ్ లో పనిచేసిన ఆపరేటర్లకు “సి”గ్రేడ్ ఖాళీల భర్తీకి తగు చర్యలు చేపట్టవల సిందిగా మణుగూరు ఏరియా ఈ పీ ఆపరేటర్ తరఫున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు, వీటితోపాటు ఇటీవల గ్రేడ్ టెస్ట్ పూర్తి చేసుకున్న నూట నలభై ఐదు బ్యాచ్ ఆపరేటర్లకు డి గ్రేడ్ పదోన్నతుల లేఖలు అందజేయాలని నూట నలభై నాలుగు బ్యాచ్ ఆపరేటర్లలో డిస్ క్వాలిఫైడ్ అయిన ఐదుగురికి న్యాయం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు దరిశా రమేష్, సిహెచ్ అనిల్, ఎన్ సంతోష్, జి శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లకు మంత్రులు..

### బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు



సిరిసిల్ల రూరల్, మే 16 : రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టుల పర్వం కొనసాగుతుంది. జిల్లాలో మంత్రుల పర్యటన నేపథ్యంలో పోలీసులు బీఆర్ఎస్ నేతలను ముందస్తు అరెస్టు చేయడం పరిపాటిగా మారిపోయింది. తాజాగా శుక్రవారం జిల్లాలో ముగ్గురు మంత్రుల పర్యట నేపథ్యంలో ఉదయాన్నే తంగళ్ళపల్లి మండలం జిల్లెల్లలోని జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత మాట్ల మధును శుక్రవారం ఉదయాన్నే ఆయన నివాసానికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజ భింకార్ రాజన్నతో పాటు పార్టీ నేతలు మాట్ల మధుకు సంఘీభావం తెలిపారు. పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం సరైనది కాదన్నారు. వీరిలో మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, బీఆర్ఎస్ సీనియర్ నేత సురభి నవీన్ రావు, కేటీఆర్ సేన మండల అధ్యక్షులు నందగిరి భాస్కర్ గౌడ్, గుండు ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# మండలంలో ఉన్న ఉగ్రవాదులను వెంటనే గుర్తించాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్



రామడుగు: భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ మీద సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేసిన మండల కేంద్రానికి చెందిన ఎండి ముజాహిద్ అనే వ్యక్తి మీద రామడుగు పోలీస్ స్టేషన్ లో పిటిషన్ ఇవ్వడం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ తెలిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగ్రవాదులను పెంచి పోషిస్తుందని ప్రధాని నరేంద్రమోదీ మీద సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టి మూడు రోజులు గడుస్తున్న పోలీసులు కేసు నమోదు చేయలేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ప్రధాని జైలుకి వెళ్తున్నట్టు సోషల్ మీడియాలో పెడితే ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ ఏం చేస్తుందని వారు ప్రశ్నించారు. పాకిస్తాన్లో ఉన్నటువంటి అఢైల్ జైల్ ఈ వ్యక్తికి ఎలా తెలుసని మరి అతడికి ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్టున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే ఆ వ్యక్తిని కస్టడీలోకి తీసుకొని విచారణ చేపట్టి అతడికి ఉన్న ఉగ్రవాద సంబంధాలు బయటపెట్టాలని వారు కోరారు. మోడీ గారి మీద పోస్ట్ చేసిన ఈ వ్యక్తి మీద వెంటనే దేశద్రోహం కేసు నమోదు చేయాలని అతడిని ప్రభుత్వం ఉద్యోగం విధుల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా బిజెపి కార్యదర్శి ఉప్పు రామ్ కిషన్ మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు ఉప్పు శ్రీనివాస్ పటేల్ బండ తిరుపతి రెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు పోచంపల్లి నరేష్ పూరెల్ల శ్రీకాంత్ గౌడ్ కారుపాక అంజిబాబు జాతర కొండ ఐలయ్య కడారి స్వామి యువ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బొమ్మ కంటి భాస్కర్ చారి సీనియర్ నాయకులు కట్ట రవీందర్ జిట్టవేణి అంజిబాబు బద్దం లక్ష్మారెడ్డి మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శులు ఎడవల్లి లక్ష్మణ్ బండారి శ్రీనివాస్ బూత్ కమిటీ అధ్యక్షులు గోపు అనంతరెడ్డి దయ్యాల వీరమల్లు దైవాల తిరుపతి రాగం కనకయ్య జంగిలి కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిల్లర రాజకీయాలకు తెరలేపుతున్న ప్లెక్సీల వివాదం



నర్సంపేట మే 16:నారక్కపేటలో ప్లెక్సీలపై కొట్టిన పేడ చిల్లర రాజకీయాలకు తెరలేపుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.వివరాలకు వెళితే ముదిరాజుల పెద్దమ్మ తల్లి పండగకు కట్టిన ప్లెక్సీలు సమస్యకు దారి తీసింది.నారక్కపేట గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం నుండి గురువారం వరకుపెద్దమ్మతల్లి బోనాల పండగ అంగరంగ వైభావంగాజరిగింది.అందుకుగాను గుడి ఆవరణ లో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నాయకులు ప్లెక్సీలు కట్టుకు న్నారు. చివరి రోజైన గురువారం గొర్లు మేకలు కోసుకొని విందు చేసుకున్నా రు.అదేరోజు రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్లెక్సీలపై పేడ చల్లారు. తెల్లవారి చుసినటువంటి కాంగ్రెస్ నాయకులు ఎవరు చల్లారంటు స్థానిక నల్లబెల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.వెంటనే గ్రామానికి చేరుకున్న పోలీస్ లు సంఘటన స్థలంలో ప్లెక్సీలను పరిశీలించి కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతు న్నట్లు తెలిసింది. ఏది ఏమైనప్పటికి ప్లెక్సీలపై పేడ చల్లడం చిల్లర రాజకీయాలను తలపిస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## జువ్వాడి చే శ్రీ కృష్ణ అస్టాంగ యోగ కరపత్ర ఆవిష్కరణ



మెట్ పల్లి మే 16: మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జువ్వాడి భవనంలో వెల్మల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణ అష్టంగ యోగ ఎనిమిదివ బ్యాచ్ యోగ నిష్ఠాతులైన పూజ శ్రీ ఆచార్యులు శ్రీ కోటి కళింగరాజు గురూజీ గారి శిక్షణ యొక్క కరపత్రం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు చేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమ ము ఘనంగా జరిగింది. అనంతరం జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ, పట్టణ, గ్రామీణ ప్రజలు, వ్యాపారులు, ఉద్యోగస్తులు, ఆరోగ్య అభిమానులు ఆధ్యాత్మికత కోసం అందరు విచ్చేసి ఎనిమిదివ బ్యాచ్ లో పాల్గొనగలరనికోరారు. ఉదయము ఒక బ్యాచ్ సాయంత్రం రెండో బ్యాచ్ ఉంటుందని ప్రతి ఒక్కరూ ఎస్సార్ ఎస్పి గార్డెన్ లో జరిగే శిక్షణ కేంద్రంలో పాల్గొని ఆరోగ్యవంతులుగా కాగలరని తెలిపారు. అలాగే యోగా ద్వారా మానసిక ఉల్లాసము ఉంటుందని, తప్పకుండా ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ కేంద్రంలో పాల్గొనాలని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి , వెల్మల శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, పన్నాల మాధవరెడ్డి , నాయి సురేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలల పై..

# చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

మంచిర్యాల: మంచిర్యాల జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయములో విద్యార్థి నాయకుడు వినతిపత్రం అందచే శారు ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మంచిర్యాల లక్షట్ పేట, మందమర్రి, బెల్లంపల్లి లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జీవో ఎంఎస్ నెంబర్ వన్ ప్రకారం కనీస సౌకర్యాలు లేకుండా నిర్వహించడమే కాకుండా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు టెక్నో, ఐపిఎల్, సి బ్యాచ్ అని విద్యార్థులను విభజించి పాలించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మాయ మాటలు చెబుతూ ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్నారు. శ్రీ చైతన్య యాప్ పేరుతో విద్యార్థుల వద్ద నుంచి ఫీజుల రూపంలో తల్లిదండ్రుల రక్తాన్ని తాగడానికి సిద్ధమయ్యారు విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం గ్రౌండ్స్ లేని పరిస్థితి ఉంది పాఠశాలలో సరైన ఫైర్ కూడా లేదు గ్రిల్స్ కూడా లేని పరిస్థితి విద్యార్థులకు ఏదైనా జరుగుతే దానిని నివారించడానికి కనీసం యంత్రాలు కూడా సరిగా లేని దుస్థితి ఉంది ఆ యొక్క పాఠశాలల ఆవరణంలోనే బుక్స్ యూనిఫామ్స్ టై బెల్టు డైరీ స్టేషనరీ సామాన్లు అమ్ముతూ సూపర్ మార్కెట్ గా వ్యాపారం చేస్తు ధనార్జన ధ్యేయంగా దోచుకుంటున్నారని పూర్తి ఆధారాలతో పలుమార్లు మండల విద్యాశాఖ అధికారులకు జిల్లా విద్యాశాఖ అధికారి గారికి ఫోన్ ల ద్వారా సమాచారం అందించడమే కాకుండా వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా శ్రీ చైతన్య యాజమాన్యం ఇస్తున్న లావాదేవీలకు లాలూచీపడి వారికి కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు.కావున సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని శ్రీ చైతన్య పాఠశాలల పై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు లేని పక్షంలో తదుపరి కార్యాచరణ తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమం లో విద్యార్థులు టీ వి జె ఎస్ జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.